Regd No. N. 45, M. 3813

నిడిపత్రిక ౦-౧-౦

To Let



To Let

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

102460

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౪ చిత్రభానుసం॥ర నిజజ్యేష్ఠశు॥ 3 (౧౩-౫-౧౩౫౧ఫ.) సోమవారము ● సంచిక ౪

ఖార్కోవువద్ద జర్మనుశ్రేణులను రష్యనులు భేదించుట

క్రిమియాలో రష్యనుసేనలు వెనుకస్థానాలకు చేరుట

బర్మా, చైనా రంగములలో చైనీయుల విజయములు

[illegible]

బర్మా

[illegible]

యూనానులో పోరాటము

[illegible]

చైనాలో పోరాటము

[illegible]

ఆస్ట్రేలియా ప్రాంతము

[illegible]

రష్యా

[illegible]

లిబియా

[illegible]

మాల్టా

[illegible]

యూరప్పై దాడులు

[illegible]

నౌకాభిఘాతలు

[illegible]

మే ౧౮ వ తేదీనాటి యుద్ధవార్తలు

[illegible]

(ఫ్రెంచివారి రాజ్యాలు)

[illegible]

(ఫ్రెంచివారి రాజ్యాలు)

[illegible]

భారత దేశములో ఆంగ్లేయుల స్థితి

ఒక ఆంగ్లేయునకు గాంధిమహాత్ముని సమాధానము

ఈమధ్య ఒక ఆంగ్లమిత్రుడు ఒక లేఖను గాంధి మహాత్మునకు వ్రాసెను. దానికి గాంధిగారు "హరిజన్" పత్రికలో ఈవిధముగా సమాధానము వ్రాసినారు.

"అధునిక యుద్ధారంభములో నేను వైస్రాయి లిన్లిత్గో గారినికలుసుకొని ప్రసంగించినాను. తరువాత ఆసంప్రదింపులవిషయములో నాకుగలిగినఅభిప్రాయమును నేను లిన్లిత్గో ప్రభువుకు ఒక లేఖలో వ్రాసితిని. ఇపుడు ఈఆంగ్లమిత్రుని లేఖకు సమాధానముగా దానినేతిరిగి ఉదాహరించవలసివచ్చినది. "నేనుఆనాడు వైస్రాయి గారికివ్రాసిన విషయములనుండి నేనిదిగానిఉపసంహరించుకొనవలసినదేమియు లేదు. నేను దేనికిని పశ్చాత్తాపమును పొందవలసినది లేదు. బ్రిటిషువారిపట్ల నాకేవిధమగు వైరము లేదు. వారి విషయమున నాకు మాత్సర్యభావము లేదు. బ్రిటిషువారి ఉత్తమగుణములను పూర్వముగుర్తించినట్లే వారిలోని లోటులను కూడ గుర్తించియున్నాను

జనసామాన్యమునకు బ్రిటిషువారిపట్ల ద్వేషభావము లేనేలేదు. పరిస్థితులు మార్చుచే అద్వేషభావము ప్రబలముగుచున్నదని సంగతి నాకుతెలుసు. కాని నేనుఆచరణలోపెట్టిన అహింసావిధానమువల్ల అట్టిద్వేషభావము చాలవరకు అణగిపోయినదని నేనుచెప్పగలను.

న్యాయమేమనగా, ఈయుద్ధ ప్రారంభమగుటకుముందే బ్రిటిషువారును భారతీయులును పరస్పరసామరస్యముతో వేరుపడియుండవలసినదని నాయభిప్రాయము. ఇప్పుడైనను మించిపోయినదిలేదు. ఎవరిదారినివారు చూచుకొనినప్పుడే బ్రిటను భారతదేశములకు, ప్రపంచమునకును శ్రేయస్సు కలుగునని విశ్వసించుచున్నాను. ఈరెండుదేశముల మధ్యను చాలస్పర్థలు పెచ్చుపెరుగుచున్నట్లు నాకుస్పష్టముగ కనిపించుచున్నది. నేడు బ్రిటిష్ప్రభుత్వము చేయుచున్న ప్రతిచేష్టయు దాని క్షేమలాభములకొరకే జరుపుకొనుచున్నట్లు భారతీయులు బాగుగ్రహింపగలుగుచున్నారు. భారతీయులట్లు అర్థముచేసికొనుటలో న్యాయ్యముగోచరించుచున్నది. ఇంకొక ప్రధానాంశమేమనగా ఈరెండుదేశములకును ఏకోద్దేశము చూపినను సమాశయములు పొసగట్లేదు.

బ్రిటిషువారి జాతీయ మహాంకారము

బ్రిటిషువారు వంశపారంపర్యముగా వచ్చుచున్న తమజాతిస్వభావమును ఒక్కమారుగా మార్చుకొనజాలరు. అది దుర్గుణమనుకొందును. జాతీయాహంకారముకలిగియుండుటయే ఒకగొప్పలక్షణమనియు, అదియే ఉత్తమోత్తమమనియు భావించుచున్నారు. వైగా వీరు తమ జాత్యహంకారమును ఒక్క భారతదేశమందేకాక ఆఫ్రికా, బర్మా, సింహళములలోకూడ ప్రదర్శించుచున్నారు. బ్రిటిషువారు అజాత్యహంకారమునే ప్రకటింపకుండిన చో వైదేశములను శాశ్వతముగా స్వాధీనపరుచుకొనజాలకుండెడివారే

చికిత్స

"ఈజాత్యహంకారము అనునదిఒకవిధమైనంతర వ్యాధి. కాబట్టి దానినిసమూలముగ నిర్మూలించవలెనంటే దానికితగినవైద్యప్రయోగము చేయవలెను. అట్టిమహౌషధమును నేనుపూర్వమే సూచించియున్నాను. అదేమనగా, బ్రిటిషువారుకష్టమేమియు లేకుండగనే ప్రశాంతముగ వెంటనే భారతదేశమునువిడిచిపోవలెను. ఇట్టివారియొక్క ఓటమితోసంబంధించిన తక్షణ ప్రశాంతమునకు కూడ దారితీయును. అట్టివారు చేయుట చిత్తశుద్ధితోకూడిన ఉత్తమకార్యమనియు, ధీరలక్షణమనియు చెప్పదగినది. ఈరూపమున స్వాతంత్ర్యమంతరించిన నాడు వారి స్వాతంత్ర్యము లున్ను అంతరించిపోగలవు

"వైలేఖకుడు సూచించినట్లుగా భారతదేశము సహాయమునకుమాత్రమున బ్రిటిషువారిచిక్కులలో లగిపోజాలవు. అసలు ఈవిషయములో ఇండియాకుప్రోత్సాహమును కలిగించినది వస్తుమాంద్యమే లేదు. జాతీయత్వముతోకూడిన భారతదేశమునకు యీవిషయమున ప్రోత్సాహమెట్లు కలుగును? ఒక వ్యక్తికియెందుకు తగునంటే నమస్కరించుట వాంఛితము. భారతదేశమునకు స్వాతంత్ర్యదీక్ష అంగపడవలెనంటే యందు దానికి అనుభవమును కలిగింపవలెను అదిసాధ్యము కాదు.

స్వాతంత్ర్యచైతన్యముకలుగుటకుముందుఅట్టి అనుభవములు కలుగుచుండును. అట్టిదికలిగి తీరవలసినదే. భారతదేశము అవిచ్ఛిన్నమగుజాతి అట్టిజాతికి స్వాతంత్ర్యచైతన్యము సంభవించినచో అది ఏరీతిగా ప్రవర్తించునో, దానివలన ఎట్టిఫలితములు కలుగునో ఎవ్వరును చెప్పజాలరు.

"కనుక, భారతదేశమునకు "స్వాతంత్ర్యసిద్ధి" అను మహాకార్యమును సాధించుటకై నేను నాశక్తి వంచనలేక వినియోగింపవలెను.

ఒక్క షరతు

"ఇంతవరకు ఇండియావిషయమున బ్రిటిషువారు అపరాధములుచేసినట్లు పైలేఖకుడు ఒప్పుకొనుచున్నాడు. కనుక బ్రిటిష్ప్రభుత్వము గెలుపొందవలెనంటే అందుకు మొదటి షరతుగా వారుఇంతవరకు చేసినతప్పులను చక్కదిద్దుకొనవలెనని నేను పైలేఖకునకు సూచించుచున్నాను. అయితే, బ్రిటిషువారు తమదోషములను సందేహరహితముగా సవరించుకొనవలెనుగాని అందుకు ఇతరులు ఆ పని చేయుదురనిభావించరాదు"

రాజకీయాలనుండి డాక్టరు ఖాన్ సాహెబు విరమణము

సరిహద్దురాష్ట్రపు డాక్టర్ ఖాన్ సాహెబ్ (పూర్వం కాంగ్రెసు మంత్రివర్గంలో ప్రధాని)గారి కూతురు స్క్వాడ్రన్ లెఫ్టినెంట్ జస్వంత్ సింగును భారతీయ క్రైస్తవుని వివాహమాడనిశ్చయించినది. దీనికారణముగాగాని వారి విరోధులు ఆజ్ఞాపైన పలువురి ప్రతిచార ప్రచారము చేయుచున్నారనియు, తనకూతురుఇష్టపడి ఎంచినవరునివివాహమును తానుఅభ్యంతరపెట్టుట తనసిద్ధాంతములకు విరుద్ధమనియు, ఇంతవరకును తాను ప్రజలకు నాయకునిగా గాక సేవకునిగానే ఉంటిననియు. ఇప్పుడుతనసేవ ప్రజలకు అవసరములేనట్లు తనకనిపించినది కావున తాను ప్రజలకుశుభమునకోరుచు వారినుండి సెలవు తీసుకొనుచున్నాననియు ఖాన్ సాహెబుగారు ఒకప్రకటన చేసినారు.

బొంబాయి ఇండ్లయజమానులకు ఏ. ఆర్. పి. నోటీసు

బొంబాయిలో యిండ్లయజమానులు ఇండ్లలో శత్రుదాడిగాయాలతగిలినవారికి ఏర్పాటు చేయవలెనని ఒక్కొకడి ఏ. ఆర్. పి. అధికారులకోరుచున్నారు. అట్టిగదులనుఏర్పాటు చేయవలెనని ఆదరణలు ఇంట్లయజమానులకు నోటీసులు జారీచేయబడినవి. ప్రభుత్వమువారు అధికారములుకల్పించుకొనిరి. అంతటి గదులకొఱకై మరమ్మతులు పొందింపబడవలెను. శత్రుదాడిజరిగినప్పుడు, గాయపడినవారిని చికిత్సచేయుటకు అవసరమైన గదులు ఇండ్లలో ప్రత్యేకముగా ఏర్పాటు చేయవలెను. ఇంటియజమానులు ఈ నోటీసులను పాటించవలసినదిగా కోరబడుచున్నది.

భారతదేశరక్షణపర్యాట్లు

భారతదేశముపై జరుగుదండయాత్రనెదుర్కొనుటకై తొందరగా కదలగల సేనలను అచ్చటచ్చట అందుబాటులోనుంచి అవసరమైన స్థలాలలో శత్రువుపై దెబ్బతీయుటకు సాధ్యమగునట్లు చేయుట అని ఉద్దేశ్యమని ప్రధానసేనాని తెలిపినారు.

యుద్ధానికిసర్వసిద్ధముగా నుండునట్లు తూర్పు దిశ సైన్యములు సర్వసన్నాహాలు జరిపియున్నవి. పురోభాగమునను వెనుకటిభాగమునను ప్రధానకార్యాలయాలు, యుద్ధచర్యలు నిర్వహించుటకు ఏర్పాటు చేయబడియున్నవి. అవసరమైనయెడల శత్రువు నెదుర్కొనుటకు యిక్కడి సేనలు తయారుగనుండగలవు.

ఇండియాపై ఉత్తరపశ్చిమదిశలనుండి సాగింపబడు దండయాత్రలను ప్రతిఘటించి కాపాడు పనిపశ్చిమోత్తర సైన్యమునకు అప్పగింపబడియున్నది.

దక్షిణదేశమును రక్షించుబాధ్యత దక్షిణసేనకు అప్పగింపబడియున్నది. బెంగాలు, అస్సాము, భారతీయయుద్ధకాండ్యపరిస్థితులు తూర్పుసైన్యము చూచుకొనవలెను. కేంద్రాధిపత్యముక్రింద నుండగలవు. ఢిల్లీకూడా యీ అధిపత్యము క్రిందకు వచ్చును.

కోస్తాపైనికాధిపత్యాలకు ఎట్టిపరిపాలనబాధ్యత లేకుండ కేవలము పోరాడే సైన్యముగానే యుండును.

సైనికులతర్ఫీదులక్కడక్కడ అవసరమైన స్థలాలకు రిజర్వు సైన్యాలపంపుట మున్నగునవి కేంద్ర సైనికాధికారి నిర్వహించును.

ఆచారిగారితో ఖాక్సార్ల సహకారము

ఖాక్సారునాయకుని ప్రశ్నకు జిన్నాగారి జవాబు

ఇప్పుడు శ్రీ రాజగోపాలాచారిగారు చేయుచున్న ప్రచారములో వారికి ఖాక్సారుల తోడ్పడుటను గురించి అఖిలభారత ఖాక్సారుల నాయకుడగు అల్లామా మష్రికీగారు జిన్నాగారికొక తంతిపంపినారు. దానిని జిన్నాగారు నేడు ప్రకటించినారు. తాను అల్లమా మష్రికీగారికి పంపిన సమాధానముకూడా జిన్నాగారు ప్రకటించినారు.

ఈనెల 14వ తేదీని అల్లామా మష్రికీగారు జిన్నాగారికి పంపినతంతిలో యిట్లువున్నది.

ఇండియాలో వెంటనే జాతీయప్రభుత్వము నేర్పరచవలెనని అన్నిపార్టీలవారుకోరిన బ్రిటిషు ప్రభుత్వమువారినికోరుటకు మీరుపూనుకొనవలసినదిగా నేను సలహాయిచ్చుచున్నాను. భారతఖాక్సారులు రాజగోపాలాచారిగారికి సహాయము చేయుట మీకిష్టమేనా?

ఈనెల 16వ తేదిన జిన్నాగారు ఈక్రిందిసమాధానముతంతిలోపంపినారు:-

"ప్రస్తుతమేర్పడినప్రమాదస్థితిలో ఇండియాలోని ఖాక్సారులందరును ముస్లిములీగులో చేరవలెను. ముస్లిములీగువారి పద్ధతిని మనఃపూర్వకముగా అవలంబించవలెను. ముస్లిములీగువారి షరతులను లేఖలద్వారా తెలుపుటకు వీలులేదు"

కాంగ్రెసుసభముందు హిందూవాలంటీర్ల కేకలు

లాహోరులో మొన్నజరిగిన అజరతిరాయి పార్కులో పంజాబుకాంగ్రెసుకమిటీసభ జరిగినది. ఈసభలో రాజాజీగారు ప్రస్తుతరాజకీయపరిస్థితులు నిర్మాణకార్యక్రమము మొదలైనవాటిని గురించి మాట్లాడిరని తెలిసినది. హిందూ మహాసభవారి నేతృత్వమున కొందరు హిందూవాలంటీర్లు సభలో చేరి కాంగ్రెసువారిలో పాకిస్తానును అనుకూలురైన వారి వలనని కాంగ్రెసునుంచి వెళ్ళగొట్టుమని కేకలువేసిరి.

బెదరింపుతో ఏ. ఆర్. పి. కి సహకార మాకర్షించుట

పంజాబురాష్ట్రములో సర్ సికిందర్ హయాతు ఖాన్ గారిప్రభుత్వముప్రజలకు ఒక హెచ్చరిక చేసినది. ఏప్రదేశాలపై శత్రువిమానాలదాడులు జరగవచ్చునని ప్రభుత్వానికిఅనుమానమున్నదో ఆ ప్రదేశాలలో ప్రజలు ఏ. ఆర్. పి. సేనలో చేరవలెను. అట్లుచేరనివారిని ప్రభుత్వమువారు ఇదిచూచుచు-అప్పటికిని చాలినంతమందిరానిచో ప్రభుత్వమువారు తమన్యాయమును ఉపయోగించవలసి వచ్చును. వారు ఏ. ఆర్. పి. సేనల నేర్పాటుచేయుటకు, ఇందుకయ్యేఖర్చును డి. ర. క్ష. నిబంధనలక్రింద ప్రజలనుండి వసూలుచేయుదురు.

తక్కినప్రదేశాలలో ఏ. ఆర్. పి. విధులను ప్రజలేస్వయముగా ఏర్పాటుచేయవలెను. ప్రజలలో ఎంతవరకు సహకారము ఉన్నదో అంతవరకు ప్రభుత్వమువారు సహాయపడుదురని ఈ ప్రకటనలో తెలుపబడినది.

మాల్గుజారీ శాసన సవరణ.

జాగీరుప్రజల సంబంధము

కొండా వెంకటరంగారెడ్డిగారు

"జాగీరులోని భూస్వాములు పట్టాదారులగుదురా కారా" అనువిషయమై గొప్పవివాదములు చెలరేగినవని అందరకు తెలియును. హైకోర్టునకు అచ్చటజడ్జీలసభ (ఫుల్ బెంచి)లో "జాగీరులలోని భూస్వాములు పట్టాదారులు కారు" అని తీర్మానింపబడెను- కావున వారి స్వాధీనాధికారములను గురించియు ఇంకా నిశ్చయమైన నిశ్చయము జరుగవచ్చినట్లు కనబడుటలేదు-

ఇంతేకాక జాగీరులలో బందోబస్తుచేయించక ఇష్టమువచ్చినట్లు పన్నులువేయుచు వచ్చినారు ఇట్లు పెంచుటకు రైతులపరస్పర విరోధము జాగీరుదారులకు చాలవరకు సహాయపడినదని చెప్పవచ్చును. కారణమేమయినను జాగీరురైతులు చాలావరకు మితిమీరినపన్ను అతోను భూమిపట్టాఅస్థిరత్వము తోను బాధపడుచున్నవిషయము, శాసనసభలోను అనేకప్రజాహితసంస్థలలోను చర్చకు తెచ్చియున్నది- దానినివారించుటకు సవరణలు కావింపబడినవి. కాని ఫలము శూన్యమైనది- ఈమధ్య మౌల్వీ గులాంఅహమదుసాహెబ్ ఖురేషి (రెవెన్యూశాఖ అదనపుకార్యదర్శి) గారుశాసనసభా సభ్యులుగా నియమింపబడినతర్వాత వారుమాల్గుజారీశాసనములో తక్కినసవరణలతోపాటు పైచెప్పబడినజాగీరుభూస్వాముల రెండువిషయములగురించి సవరణలు తెచ్చియున్నారు-

అట్టిసవరణలు శాసనసభలోచర్చింపబడి శాసనసభయొక్క ఉభయాంగీకారమును పొందినవి. ఇక అధిప్రభువుగారి అంగీకారమును పొందినపిదప శాసనముగా అమలులోనికిరాగలవు-

ఈసవరణలు జాగీరుభూస్వాముల కష్టములను అలోచించినవని చెప్పవచ్చును- ఇదిసాధారణపుఅధికారములయినను అనిశ్చితముగ నుండు జాగీరుభూస్వాములు నిర్జీవకాయులుగానుండిరి- వీని వల్లవారికి కొంతవరకుమనుకలిగి మంచివృద్ధిచేసుకొనుటకు అవకాశము లిట్టునిశ్చయమయినది.

ఒకసవరణవలన "జాగీరులలో సేసి జాగీరుదార్లకిచ్చు శిస్తు చెల్లింపవలసిన బాధ్యత కలవారు- వారిపేర జాగీరుకాగితములలో ఉన్ననులేకున్నను పట్టేదారులని వారిలో ఇట్టు బాధ్యతకలిగి ౧౫ ఆజార్ ౧౩౪౫ ఫసలు తర్వాత జాగీరుదారుచేత భూమిశిస్తు నిర్ణయింపబడిన వారు (పేదకల్ చేయబడినవారు) కూడచేరియుందురని శాసింపబడినది దీనివలన జాగీరుదారులలో కాలపరిమితి కౌలుపొందినవారు కాని, కౌలునియమము లేని కౌలుపొందినవారు కాని, పాలేరినవారు కావిబటాయిదారులుగా జాగీరుదార్లకు పన్నుచెల్లించు బాధ్యతకలవారుగ నుండు వారు పట్టేదార్లుగా పరిగణింపబడినారు. ఈశాసనము అమలులోనికివచ్చినవెంటనే జాగీర్లలోని భూస్వాములు పట్టేదారులగుదురు- భూస్వామి పట్టేదార్లకు గలసంపూర్ణాధికారములు అన్నియు వీరికి కలుగగలవు- ఇకను జాగీరుభూస్వాములందరును- ౧౫ ఆజార్ ౧౩౪౫ ఫసలు వరకు కూడ జాగీరుదారులకు పన్ను చెల్లించు బాధ్యత కలిగియున్నట్లు ఋజువుచేయగల సాధనములను జాగ్రతగా కాపాడుకొనవలెను, చిత్తుశాసనము ప్రవేశపెట్టినతర్వాత జాగీరుదారులు భూస్వాములను తొలగించుఅవకాశము లేకుండునట్లు ౧౫ అజార్ ౧౩౪౫ ఫ. నుండియే వర్తించునట్లు శాసించి పట్టాదారులను కష్టములనుండి తొలగించినారు-

మఱియొక సవరణవలన పన్నుపెరుగుట నిరోధింపబడినది జాగీరుదారుల అనుమతి పొందకయే జాగీర్లబందోబస్తు చేయించి పన్నులను నిర్ణయించు అధికారము సర్కారు వారికుండునట్లు కావింపబడినది- ఇంతకుపూర్వము జాగీరుల అంగీకారము లేనిదే జాగీర్ల బందోబస్తు చేయరాదని యుండెను- దీనివలన ప్రభుత్వముకు తనమైన పన్నులున్నవని తెలిసినను జాగీరురైతులు మొరలుపెట్టినను కూడ జాగీరుదారుని అనుమతిలేనిది బందోబస్తు చేయించు అవకాశము లేకుండెను- ఈ సవరణవలన అట్టి ఇబ్బంది తొలగింపబడినది- జాగీరులలో కఠినమైనపన్నులున్నయెడల విషయములను తెలిసికొని ఈ సవరణశాసనము అమలులోనికి వచ్చినతర్వాత రైతులమొరలనంగీకరించి కఠినమగు పన్నులను తొలగించుటకు ప్రభుత్వమువారికి అవకాశముచిక్కును- కనుక జాగీరురైతులు ఈసవరణలనుగురించి సంపూర్ణముగా తెలుసుకొని లాభము పొందవలెను-

బాలికావసతి గృహము నల్లగొండ

(ఉపవిలేఖరి)

నల్లగొండ హైదరాబాదుజిల్లాలో బాలికావసతి గృహము లేదని, పాఠశాల కేంద్రములు అధికర్షక ఈ. ౧౫ పరమాప్తమై ఎన్నియో లేకపాఠశాల కెరచబడును-

ఇకబాలికలకు సంబంధించిన హైదరాబాదుబాలికావసతిగృహముగూడా పై తేదుల తెరచబడును-

వసతిగృహమునందుండు విద్యార్థినులనుండి ౫ రూపాయలు చొప్పున ఫీజు వసూలుచేయుచు కొన్నిసదుపాయములు కల్పించుటకు ఏర్పాటు చేయబడినది- కాని ఈ సంవత్సరము వసతిగృహాధ్యక్షులగు శ్రీయుత కోమలపల్లి యాదగిరిరావుగారు వెనుకకు తగ్గించుటకుగాను కార్యకర్తలు సభవారిని కోరి కెంరూపాయలకు వసతిగృహమునకు ఇచ్చిరి- ఇందులకుగాను శ్రీ యాదగిరిరావుగారిని పాత్రులు-మరియు పాఠశాల కార్యకర్తలు బాలికలకు మరియు విద్యార్థినులకు వారి సహాయమునకు కృతజ్ఞతలు వెల్లడించిరి

మహాత్ముని భిక్షాపాత్రలో యూరపీయుని భిక్ష

గాంధిమహాత్ముడు బొంబాయిలో భిక్షాటన ముల్లోకమ్మక్కొల్లలో ప్రతిదినము నిరంతరముగా జనులు మూడడుగులు వేసిరి- మహాత్ముని భిక్షకు స్త్రీలు, అనుచరులు, పెద్దపెద్ద వర్తకులు, యూరపీయులుకొందరునుకూడ చూడవచ్చుచుండిరి- తేరేసి కోటిన హేరాలాల్ రాణీగారు తర్వాత భిక్షను చేసికొనిరి- సాయంకాలము మహాత్ముని ప్రార్థనసమయమునందు హిందువులు, మహమ్మదీయులు, క్రైస్తవులు, యూదులు, పార్సీమతస్థులు, బౌద్ధులు, యూరపీయులు, అమెరికనులు, జైనులు, క్రీస్తుమతస్థులు- ప్రార్థనానంతరము మహాత్ముడు ఆండ్రూస్ స్మారకనిధికి విరాళము అడిగెను- కొద్ది నిమిషములలో మహాత్ముని భిక్షాపాత్రపరిపూర్ణమును మించినది, రాగిడబ్బులును, కరెన్సీనోట్లు నిండినవి- అక్కడ నున్నట్టుగ కనిపించిన ఒక యూరపీయుడు ౧౦౦ రూపాయలనోటును అందులో వేసెను- అప్పుడే మహాత్మునికి ౧౨౦౦ రూపాయలకంటె ఎక్కువ విరాళాలు వచ్చినవి

అఖిలభారతవర్షీయ శ్రీభట్టబ్రాహ్మణ మహాసభాధ్యక్షుని పర్యటనము

(స్వ-వి)

అఖిలభారతవర్షీయ శ్రీభట్టబ్రాహ్మణమహాసభాధ్యక్షులైన పండితచక్రపాణి నరసరాజభట్టు (హైకోర్టువకీలు) గారు ౩ వ తే ౧౫ ఉ వారు కాన్పూరునుండి అలహాబాదునకు వచ్చిరి- వారలే అధ్యక్షులు వారినివారలందు అనగా ఆచార్యపండిత విశ్వేశ్వరదయాల్ జీ భట్టుగారి ట్రాలీగృహమందు స్థానిక ప్రముఖులు సమావేశ మైరి- ఆదిసాయంత్రము ౫ గంటలకు ప్రారంభమై ౧౧గంటలకు ముగిసినది- అందు ప్రథమమున అలహాబాదుజిల్లా కమిటీ అధ్యక్షులు వారు స్థానిక ప్రముఖులను పరిచయము చేసిరి- పిమ్మట మహాసభకు సంబంధించిన ప్రత్యేక విషయములపై సంప్రతింపులు జరిగెను- పిమ్మట అలహాబాదుజిల్లాకమిటీ మరియు ప్రయాగసమితి సభ్యుల వివాదములను పరిష్కారార్థమై ప్రవేశపెట్టబడెను- వాదోపవాదములు జరిగినపిమ్మట మహాసభాధ్యక్షుల వారు సంధిమార్గముగా సంధిపాదుకట్టి తమ అభిప్రాయమును తెల్పిరి- అందుకు సభవారందరు అంగీకారమును తెలిపిరి- ప్రయాగసమితిని జిల్లాసమితిలో చేర్చి తిరిగి ఎన్నికలు జరుపుటకు నిర్ణయింపబడెను

మహాసభాధ్యక్షులగు పండిత చక్రపాణి నరసరాజభట్టు (హైకోర్టువకీలు గారు) వరంగల్లుజిల్లా ప్రత్యేకప్రతినిధిగారి ఆహ్వానముపై వరంగల్లుకు విచ్చేసి- శ్రీయుత టి-వరదరాజులు హైకోర్టు వకీలు గారిగృహమందు నిలిచియుండిరి ౧౫ వ తేదీ శ్రీ మంత్రి కోటేశ్వరరావుగారు (వరంగల్ జిల్లా ప్రత్యేకప్రతినిధి) ఆంధ్రప్రాంతమునందు మహాసభ యొక్క శాఖను నెలకొల్పువిషయమై తీర్మానముగా చర్చించిరి- దీనివల్లముందుముందు పరిణామములు కలుగునని ఆశింపబడుచున్నది-

౧౬ వ తేదీ రాత్రి ౧౧ గంటలకు వరంగల్ నుండి వీరు మహాసభాధ్యక్షులవారు హైదరాబాదుకు విచ్చేసిరి-

జి. రఘునాథ్ మల్ బ్యాంకర్

పూజారిలేని దేవాలయము

ఎముగుల సుంకము-

(స్వ-వి) మహబూబునగరు ౯-౫-౫౧ ఫ

ఈ గ్రామపు దర్గా సమీపమున ఒక పీరదర్గా ఉన్నది. గ్రామమునకు వెలుపల ఒక వీరభద్రాలయము కలదు- దేవాలయమునకు ఇనాముభూమి ఎన్నియో ఉన్నవి- ఈ దేవాలయపుపూజారి అనంతపద్మనాభస్వామి గారు ఇతరెన్ని సంవత్సరములనుండియో ఇచ్చటలేరు ఇతర నెక్కడ కలరో వారికి తెలియదు. దేవాలయపుపూజ గూడా జరుగుట లేదు. ఈ ఇనాము భూమిని గూడ ఎవరికో కౌలుకిచ్చినట్లు తెలిసినది- లింగాయతులు వచ్చి ఇచ్చట భూమిబంజరుగ ఉన్నది అని, ఈ గ్రామపుమక్త్యారు భూమి తమయధీనములో ఉన్నది. ప్రతిదినమునకు సుంకమువసూలు చేయుచున్నట్లు తెలిసినది- కావున దేవాలయపూజాపునరుద్ధారములు జరుపుచుండుటలేదు- రెండు సంవత్సరముల క్రిందట- లింగాయతులు సోదరులు ఏలకొలత్తి గుండమును జరుపుటమానుకొన్నారు

ఒక అభిమాని,

౯-౫-౫౧ ఫ

నిజమైన వార్త

(స్వ-వి) మరికొంత ౯-౫-౫౧ ఫ

౨-౫-౧౩౫౧ ఫ సలీ తారీఖున గోలకొండపత్రికలో ప్రకటితమైన అర్వప్రచారమునకు కారణమైన (శ్రీరాములు వీరన్న గారిని తమలను మనికొండలింగాయతులు బహిష్కారము పెట్టినారని గావున పేటలో సరియైన సంగతిని ముక్కోటిబలవల్ల వ్రాసినారు- కాని జరిగిన సంగతి- బండ్ల పల్లి సభవద్ద లింగాయతుల ప్రత్యేకంగా వంటచేసుకొని పంక్తిగా భుజించు కను మనికొండలింగాయతులు వ్యక్తిగత వైరముచే శ్రీవీరన్న గారిపై లేనిపోని నేరము చేసినారు- వీరు మహబూబునగరమునకు వచ్చి లింగాయతుల వద్ద భుజించుచున్నారు ఒక రోజున పటేలీకారు శ్రీరాములు వీరన్న వారిచే సమదీపించుకొని భుజించిపోయినారు- వీరు ఇక్కడికి వచ్చి అందరిఇండ్లలో భుజించుచున్నారు. పాక్కరముపెట్టినారని వ్యతిరేకప్రచారము జరుపుట మానుకొనుటయే మంచిదని తెలియుచున్నది-

దఫేదారుపై పోలీసు అధికారికి మొఱ

పెద్దకొండ వరమునుండి ఒక హిందువ ఆంధ్రజ్ఞాతిభాయివలె రహీముల్ మియాగారు మాకిట్లు తెలుపుచున్నారు,--

మిర్యాలగూడ తాలూకా కొల్లూరి గ్రామమునకు చెందినట్టి ధర్మాపురమును పత్తేకు ప్రచారముతో తనకు తెలిసినట్లు సంభవించినది... రెండవ బాటిచెరువు దఫేదారు షేక్ జీలానీగారి మీద జరుపుతున్న వైరమును... దఫేదారు గారి ప్రోత్సాహముతో ధర్మాపురములో అనేక ధనవంతులు... విచారించుమని కోరెను... (ఈ భాగము స్పష్టముగా చదువుటకు వీలుకానంత అస్పష్టముగా ముద్రితమైనది)

మాకు ఈ విషయమై వెంటనే విచారణ జరిపి న్యాయము చేయవలెనని పోలీసు అధికారులను కోరుచున్నాము.

హైదరాబాదు సంస్థాన హిందూ నాగరిక స్వాతంత్ర్య సంఘము

౬ వ తే ౧౫ ఉ వారు హైదరాబాదు నాగరిక స్వాతంత్ర్య సంఘమువారు ఈ క్రిందివిధముగా తీర్మానించిరి --

(౧) ఆది ఆర్డిబహిష్తు ౧౫ వ తేదీ మొదలుకొని నేటివరకు నాగరిక స్వాతంత్ర్య సంఘమువారు నిజాము ప్రభుత్వమువారిని నాగరిక స్వాతంత్ర్యము అకొరకై పలుమారు కోరుచుండిరి- వారు ఈకోరికలమన్నింపబడియుండుట ఈసభవారు మరల ప్రభుత్వమువారిని శ్రీవాన్ జామాత్ గారి యొక్క తోడ్పాటుతో నాగరికహక్కులను ప్రసాదించి హిందూప్రజల సహనభూమిని సంపాదించుకొనుటకై ప్రార్థించుచున్నారు- దీనివలన దేశమునకు ప్రభుత్వమునకు కూడ బ్రిటిషుఇండియా ప్రభుత్వమువారికిని తప్పకహితముచేకూరును

(౨) ఒకవేళ ప్రభుత్వమువారు మా ఈ న్యాయయుక్తమైనహక్కులను ౧౫ ఆగష్టు ౧౯౪౨ లోపల నొసంగకుండిన శ్రీ సావర్కరు గారిని దెబ్బతీసిన వారితో సహా మరిన్ని కష్టములగురించి వారికి తెలియజేయుటకు ప్రయత్నము జరుపబడును-

(౩) మా ఈ న్యాయయుక్తమైన హక్కులను సంగ్రహించుటకు అఖిలభారత హిందూమహాసభాధ్యక్షులగు బ్యారిస్టర్ వీర్ దామోదర్ సావర్కరు గారు, డాక్టర్ బి.యస్. మూంజేగారు, శ్రీయుత పరమానందు గారు భాయి సాహెబు భావర్తిగారు ఆధ్వర్యమున స్థాపించబడిన హైదరాబాదు హిందూ కమిటీకి సంబంధించిన సర్ గోకుల్ చంద్ నారంగుగారు ఇత్యాదులతో ఈవిషయమునందు సహాయము గావించుటకై ప్రార్థనలు పంపబడును- హైదరాబాదుహిందూ నాగరిక సంఘమువారి తీర్మానములతోపాటు అంతరాష్ట్రీయ సమస్యలను అనుసరించి ముఖ్యముగా బ్రిటిషు ఇండియా ప్రాంతములందు హైదరాబాదు హిందువుల దుస్థితిని తెలుపుటకై పర్యటన గావింపబడవలయును మరియు వారి సహకారమును పొందవలయును-

వి. రామచంద్రరావు

కార్యదర్శి

విలాస వస్తువుల దిగుమతుల నిరోధము

ఇండియా ప్రభుత్వమువారు ఇదివరకే చాలా రకములైన విలాసవస్తువుల దిగుమతులను నిషేధించిరి. ప్రస్తుతము యుద్ధము సాగించుటకు ఎక్కువ ధనము అవసరమైనది గనుక వృథాగా పోకుండ కాపాడుకొనవలెననే ఉద్దేశముతో కొంతకాలమునుండి భారతదేశములోనికి విదేశములనుండి వచ్చు వస్తువులపై నిరోధము పెట్టుచున్నది- ఇప్పుడు యుద్ధకారణమున ఓడల ద్వారా రావలసిన సరకులను తెప్పించుటకు ఓడలు ఎక్కువగా ఉపయోగించుకొనుటలేదని దిగుమతులపై క్రొత్తనిరోధములను పెట్టినారు- ఈనిరోధమువలన విలాసభోగ వస్తువులను దిగుమతి చేయరాదు.

అఫ్ఘనిస్థానములో పుస్తకాల కరవు

అఫ్ఘనిస్థానములో ఇప్పుడు కాగితముకొరత ఎక్కువగా నున్నందువల్లను, ముద్రణాలయములు చాలతక్కువగా ఉండుటవల్లను పుస్తకములకు కొరత కలుగుచున్నదట- అందుచేత ప్రభుత్వము వారు విద్యార్థులకు పుస్తకములు లభించనిచో పాఠశాలలకు పుస్తకములను ఇతరదేశములనుండి ప్రోత్సహింపవలెనని నిర్ణయమును గావించుకొన్నారు-

మదరాసులో క్రొత్త సంఘము

వస్తుతయారీకి సంబంధించినకొన్ని పరిశ్రమల ఏర్పాటుకై మదరాసులో మైలాపూరునందు మొన్న సాయంకాలము మదరాసునగరములోని అనేకసంస్థల ప్రతినిధులు సమావేశమై ఆలోచించినతర్వాత యస్.యస్. ఫాజిల్ గారి అధ్యక్షతతో యూనిటీలీగ్ అను సంఘము మదరాసురాష్ట్రములోని నైతిక సంపద వస్తుసంపద యుక్తవినియోగానికి ఉపయోగపడునట్లు చేయుట భిన్నమతములజనులకు సామరస్యము కలుగునట్లు చేయుట అను ఉద్దేశ్యములతో ఏర్పాటుచేయబడినది ఫాజిల్ గారు తమఉపన్యాసములో రాజగోపాలాచారిగారికి అందరును తోడ్పడవలెననిరి-

కాంగ్రెసు కార్యాలయం సోదా

గోరఖ్‌పూరుజిల్లా కాంగ్రెసుసమితికార్యాలయమును పోలీసులు మొన్నటిదినము సోదాచేసి కొన్ని కాగితములను పట్టుకొనిపోయిరి.



గోలకొండ పత్రిక

చిత్రభాను సం॥ర అధిక జ్యేష్ఠ శు॥ ౩ సోమవారము

సుంకపు నివేదిక

హైద్రాబాదు ప్రభుత్వము వారు ౧౩౪౯ ఫసిలీ సంవత్సరపు కరోడిగిరి (సుంకముశాఖ) నివేదికను ప్రకటించినారు. ఈనివేదిక ఇతరనివేదికలకన్న ముందుగా బయలుపడుట ఒకవిశేషము. ఆదాయమునుబట్టిచూచినచో ఇదిచాలా ప్రశస్తమయినదని చెప్పవలెను. దేశములో నివేదికాకాలములో సగముపంటకూడా పండలేదనిన్నీ మేతకరువు నీటికరవుకూడా చాలాతావులలో ఏర్పడెననిన్ని, పంటలపైననే సుంకపుఆదాయము ఆధారపడినదనిన్నీ ఇదే నివేదికాకాలములో యుద్ధముసంభవించినందున వ్యాపారము కొంతవరకు స్తంభించిపోయెననియు ఈ నివేదికలో తెలిపినారు. అట్లుండినను సుంకములో లోటుకలుగుటకు మారుగాపూర్వసంవత్సరముకన్న ౨౦, ౮౦, ౯౫౪ రూపాయిలు ఎక్కువగావచ్చెనని తెలిపినారు. దీనికికారణము ప్రత్తి ఆముదాలు ఎక్కువగాపండి ఎక్కువగా ఎగుమతియై ౧౭ లక్షల ఆదాయమును హెచ్చుగా ఇచ్చెనని తెలిపినారు. ఎట్లయితేనేమి నివేదికాకాలములో కరోడిగిరినుండి ౧ కోటి ౫౦ లక్షల ౨౧ వేయి-౭ ౩౧ రూ॥ ఆదాయముకలిగెను. ఇది చిన్న మొత్తము కాదు- ౧౦ ఏండ్లక్రిందట ౮౦ లక్షలవరకే ఆదాయముంటుండెను. ఇప్పుడింతగొప్ప ఆదాయము ఈశాఖవలన కలుగుచున్నది.

రాష్ట్రాదాయములో ఇదిమూడవది అన్నిటికన్న ఎక్కువఆదాయము భూమిపన్నునుండి వచ్చుచున్నది. రెండవది ఆబ్కారీనుండివచ్చును. సుంకము నుండి వచ్చుఆదాయము మూడవదిగాఉన్నది. సుంకమునుండి వ్యాపారులును ప్రజలును వీలైనంతవరకు తప్పించుకొనిపోవలెనని ప్రయత్నముచేయుచుందురు. మరియు చిన్నచిన్ననాకాలలో అట్టి సౌకర్యాలు కూడాకలుగుతూ ఉండుటను వినుచుందుము. సరిగాసుంకము వసూలైనట్లయిన ఇంకా ఒకకోటిరూపాయిలు హెచ్చుగా వసూలగునేమో? ఇప్పటివసూలునుబట్టి సగటుపై ప్రతిమనిషి ౧-౦-౮ రూ॥ ప్రకారము సుంకమురూపముగా చెల్లించుకొనుచున్నాడని తెల్పినారు. ఈసుంకము నూటికి ౯౦పాళ్లు రైతులపైననే వసూలగును. ఈరాష్ట్రము వ్యవసాయప్రధానమైనది. ఎగుమతులపట్టీనిచూచిన అన్నియు ధాన్యములే ఎగుమతియగుచున్నవి. వ్యాపారస్థులు రైతులనుండి ధాన్యమును కొని ఎగుమతిచేయుదురు. అట్టికొనగోలు కాలములో వారు తమలాభాలను, తమ ఖర్చులను, రైలుఖర్చులను, కరోడిగిరిని అన్నింటిని లెక్కవేసుకొని ఆ మొత్తమును తామిచ్చు క్రయములో తీసివేసుకొని యేబేరముచేయుదురు. కావున రైతులు భూమిపన్ను ఇచ్చుకొనుటయేకాక, ఈ ఒకటిన్నరకోటిలోని ఎక్కువ మొత్తాన్ని కూడా ఇచ్చుకొనుచున్నారు.

సుంకపుశాఖక్రింద ౧౧ జిల్లాప్రధాన సుంకముకచ్చేరీలున్నూ ౭౯ పేతాలును, ౭౩ నాయబ్ అమి[illegible]పేరాలును, ౧౭౧ చౌకీలును, ౭౨ పైసర్ నాకాలును, [illegible]వేనాకాలును, ౭౫ టప్పానాకాలును, ౧౭౪ రటీఫునాకాలును, ౯౧౧ [illegible]నాకాలున్నున్నవి. నివేదికాకాలములో బ్రిటిషిండియాలో ౨౦౩ కోట్ల ౯౫ లక్షలరూ॥ఎగుమతులును ౧౬౫ కోట్ల ౨౭ లక్షలరూ॥దిగుమతులునుకలవ్యాపారముజరిగెను. అదేకాలములో హైద్రాబాదురాష్ట్రములోఎగుమతులు ౧౮ కోట్ల ౯౬ లక్షల ౩౮౦౦౦రూ॥ మరిదిగుమతులు ౧౩ కోట్ల ౭౨ లక్షల ౧౬,౦౦౦రూపాయిలు. ఎగుమతులుఎక్కువగాను దిగుమతులుతక్కువగాను ఉంటే అది దేశానికి లాభకారిఅని ఆర్థికవేత్తలనిర్ణయము. ఆ లెక్కచొప్పున మనము లాభములోనే ఉన్నామన్నమాట. అయితే ఇందుగమనించవలసినవొకటేకలదు. మనఎగుమతులన్నీ ధాన్యాలే- ఇక దిగుమతులలో బట్టలు,బియ్యము,పొగాకు,పండ్లు, గోధుమలు,పశువులుకూడ చేరినవి. ఇవన్నియు మనము తెప్పించుకోకుండా చూచుకొనవచ్చును.మనరాష్ట్రములోనిమిల్లులును,ఖాదీయును, మనకుసరిపోవలెను. మనము బయటినుండి బియ్యమునేల తెప్పించుకొనవలెను. మన తెలంగానాలో వరిపంటగిట్టింపులేదని అందరికినీ తెలియును బావులక్రిందిభూములకు ఖుష్కీపన్నుమాత్రమే తీసుకొనవలెను- మరియుఇతరతరీభూముల పన్నులనుకూడా పాతికవంతైనతగ్గించవలెను తైబందీపద్ధతిలో మార్పుచేయవలెను. ఈవిధముగాచేసిన ఎక్కువ భూమిలో వరిఅలుకుదురు- పొగాకుమన కర్ణాటకములోను, మరాట్వాడాలో మంచిదిపండును. కానిమన దురదృష్టముచేత మనరాష్ట్రములోని రెండుసిగరేటుకంపెనీలుకూడా గుంటూరు ప్రాంతమునుండి పొగాకును దిగుమతి చేసుకొనుచున్నవి- గుంటూరులో పండేరకపుపొగాకు మన రాష్ట్రములో ఎందునూపండదా? పండుతుంది- కానికంపెనీవారు ప్రోత్సహించుటలేదు- ఈవిధముగానేమనము అనవసరమగు దిగుమతులను తగ్గించుకోవచ్చును- మరియుమనము పరిశ్రమలను ఎక్కువగా స్థాపించి సిద్ధమైనసరకులను ఎగుమతి చేయవలెను- దీనికిగాను ప్రభుత్వమువారు భాగస్థులై ధనికులనుప్రోత్సహించి వివిధ పరిశ్రమలను స్థాపించవలెను- మనరాష్ట్రములోని కిరోసిన్ దిగుమతితప్పనిదైనది- కానిమనమునూనెధాన్యాలనుపండించుటలో మొత్తముప్రపంచములో అగ్రస్థానమువహించినాము- ఆనూనెలనుండి కిరోసిన్ చేయునంతపనిచేయు దీపయంత్రములనుకనిపెట్టవలెను- కొంతకాలముక్రిందట చీనాలోను, బొంబాయి రాజధానిలోను ఎవరో ఇట్టిదీపములను కనిపెట్టరనివింటిమి. మనప్రభుత్వమువారు పరిశోధనలు చేయించి కిరోసిన్‌కు మారుగా నూనెను విరివిగా వాడుకొను శాస్త్రీయసృష్టిని చేయుంచినచో అప్పుడే మన రైతులకు మేలు కలుగును.

మన రాష్ట్రములో ౧౧ అగ్గిపెట్టెల యంత్రాలయాలున్నను బయటినుండి ఇంచుమించు ౯ లక్షలరూ॥ అగ్గిపెట్టెలదిగుమతిచేసుకొన్నాము- దీన్నిబట్టి ఇంకాకొన్ని యంత్రాలయాలుస్థాపించేఅవకాశము కానవచ్చుచున్నది ధనికులగువారు అట్టివాటిని స్థాపించు అవకాశాలున్నవాలేవా, స్థాపించి తేవమేమివరిక రాలుఅవసరం అను వివరాలు మనపరిశ్రమ వ్యాపారశాఖవారు [illegible] నిజాం [illegible] ద్రాబాదు. అవసరమని తలతుము- ౧౩ [illegible]

రా-౨౧ రేడియోలు మనరాష్ట్రములోనికిదిగుమతియయ్యెను- ౧౩౪౯ లో ౯౩౧ రేడియోలుఖర్చయ్యెను- అంటే మన జనులకు యుద్ధముమూలాన రేడియోలపై అభిమానంబాగా కలుగుచున్నదని తెలియుచున్నది.

మనప్రభుత్వమువారు కొన్నివస్తువులపై సుంకములుతీసుకొనరు- పుస్తకాలపై తీసుకొనరు- మతసంబంధమగు సంస్థలు తెప్పించు వాటిపైసుంకము తీసుకొనరు- ఇది ప్రశంసనీయము

మొత్తముపై నివేదిక సంతృప్తికరముగానున్నది.

విజ్ఞానవర్ధని.

● చాణూరుడు

కంసునివద్ద జెట్టీలైన పైల్వానులు (మల్లులు) ఉండేవారు. పూర్వకాలంలో కస్తీలకు మొట్టమొదట దారిచూపినవారు హిందువులు- అందులోను ఆంధ్రులేమొదటివారో యేమో, భీముడు, కీచకుడు కుస్తీపట్టినది పురాణప్రసిద్ధమేకదా, కావున మహాభారతకాలములోకుస్తీకి గొప్పప్రాముఖ్యతయుండెను- భీముడు, జరాసంధుడున్నూ దినాలపేరకుస్తీపట్టియుండిరి- కంసుని ఆస్థానానికి శ్రీకృష్ణబలరాములు మొదటిసారిరాగా వారినికుస్తీలోపడవేసి పడగొట్టి చంపించుటకై చాణూరుడు అనేజెట్టిని కంసుడుకృష్ణునిపైకిపంపెను- ఆచాణూరుడే ఆకాలపు ఆంధ్రపైల్వాన్!

● గర్వభంగము

ఆటుఇంగ్లాండులో క్రీ. శ. ౧౭౯౨ శతాబ్దాంతమందు ౩వ జార్జిరాజు రాజ్యం చేయుచుండెను- ఇటుచీనాలో క్రీ-శ,౧౭౯౨-లో ఒకచక్రవర్తి రాజ్యముచేయుచుండెను- ఆ చక్రవర్తిని వశపర్చునిగాజేసుకొని చీనాలో కాలుపెట్టేసందుచేసుకొను ఉద్దేశముతో జార్జిరాజు మంచిమంచికానుకలు చీనాచక్రవర్తికంపెను- వాటినిచూచి చీనాచక్రవర్తి యీవిధముగా జాబువ్రాయించి పంపెను- "నేనుమహాసామ్రాజ్యచక్రవర్తిని నీవుపంపినకానుకలు నాకుపనికిరావు. కావున నీవుఇకముందు ఇంకా ఎక్కువరాజభక్తిని శ్రద్ధనునాయందు చూపించవలసియుంటుంది- భయభ్రాంతులతో నాయాజ్ఞలకులోబడియుండుము- అశ్రద్ధచేసేవు సుమా"

ఈజాబువ్రాసిపంపిన ౫౦ ఏండ్లలోపలనే అనగా క్రీ-శ- ౧౮౪౦ లో ఇంగ్లీషువారిచేతల్లమందు యుద్ధములో చీనాచక్రవర్తి ఓడిపోయెను- అప్పుడుచాలా లజ్జాకరమగు విధముగా చీనాచక్రవర్తి ఇంగ్లీషువారితో సంధిచేసుకొనెను- అప్పు దేహాంకాంగును ఇచ్చివేసిరి- (దానికే ఈనాడుజపానువారు గెలిచినారు-) రేవుపట్టణాలన్నింటిని పాశ్చాత్యవ్యాపారస్థులకు తెరవుపెట్టిరి- పైగా నల్లమందుతినుటకు ఇష్టపడకున్నను చీనావారునల్లమందు గోళీలను మందుగుడికలవలె గుటుక్కున మింగుటకున్నూ ఒప్పుకొనిరి-

... ...

● సీవంతుకివిచాలు

అసఫ్‌జానిజాముల్ ముల్కు- (అసఫ్‌జాహీ హైద్రాబాదు రాజ్యసంస్థాపకుడు) ఒకనాడు పగలునిద్రపోవుచుండెను- ఒక సేవకుడుకాళ్లొత్తుచూఉండినాడు- నవాబుగారి ప్రక్కలోదిండుగా ఆ షఫీ ఎగలెగలమంటూఉండెను. నవాబుగారునిద్రపోయినదిమాది సేవకుడు మెల్లగాహస్తలాఘవముతో కొన్నిఅష్రఫీలను పిడికిలినిండాపట్టుకొని తనజోబీలోనికి దింపుకొనెను- నవాబుకొంతసేపటికి ప్రక్కమార్చి రెండవప్రక్కపై పండుకొన్నాడు. అదిక్కు ఉండేజోబీలోగూడా ఆష్రఫీలుఉండుటను సేవకుడుచూచినాడు- దానినుండిగూడా ఒకపిడికెడు సవరించుకొందామని సేవకుడుచాలాజాగ్రత్తగానే చేయిదూర్చినాడు. అసఫ్‌జాకండ్లుమూసికొనియే ఇట్లన్నాడు- "ఒరే ఇంతవరకుతీసుకొన్నవిచాలులే, ఈఅష్రఫీలు నీవంటివానికింకొకనికి పనికివస్తవి?"

... ...

● రూపాయికి సేరుజొన్నలు

౧౨౦౩ హిజ్రీలో అనగా ౧౫౪ ఏండ్లక్రిందట హైద్రాబాదురాష్ట్రములోగొప్ప కరవు ఏర్పడెను. ౧ రూపాయికి ౧ సేరుజొన్నలప్రకారము అమ్మకమయ్యెను- అకాలములోసుభిక్షముగా ఉండినపుడు ౩రూపాయిలకు ౧పల్లా జొన్నలు అమ్ముచుండిరని తెలిసినప్పుడు ౧రూపాయికి ౧సేరుజొన్నలైతే పల్లా ౧ ౫౦ రూపాలయ్యెనన్నమాట! అట్టికరవుకాలములో లక్షలకొలది జనులుతిండులేక మలమలమాడిచచ్చిపోయిరి-

... ...

ఆంధ్రస్త్రీలకు విజ్ఞప్తి

ఈసారి తొమ్మిదవ మహాసభ వరంగల్లు వర్ధన్నపేటలో జరుగుతుంది- స్త్రీలవిద్యాసాంఘికవిజ్ఞానాభివృద్ధులకు సంబంధించిన అనేక విషయాలుచర్చింపబడి తీర్మానింపబడుతవి- ఇంతేగాక ఓరుగల్లు ఆంధ్రులకుచారిత్రికక్షేత్రము, కనుక హైద్రాబాదుసికింద్రాబాదులలోని స్త్రీలుఇతరజిల్లాలలోనిస్త్రీలుగూడా ఈ సభలోతప్పకుండా పాల్గొనగోరుచున్నాను-శిథిలమై పోయినకాకతీయుల దుర్గశ్రేణి,సహస్రస్తంభదేవాలయము, కళాభిరతమైన రామప్పగుడి మొదలైన అనేక సందర్శనీయస్థలములుగలవు- వీలుచూచుకొని వీటినిచూచేఅవకాశము గూడా కల్పింపబడుతుంది- కనుక ఆంధ్రస్త్రీలుఅధికసంఖ్యాకలుగా ఈ సభకు రాగోరుచున్నాను-

యల్లాప్రగడ సీతాకుమారి

నిజాంరాష్ట్ర

నవమాంధ్ర మహాసభ

చిత్రభాను సం॥ జ్యేష్ఠ శు॥ ౭, ౮, ౯, (౧౬, ౧౭, ౧౮ తీరు ౧౩౫౧ఫ)

౨౨, ౨౩, ౨౪ మే ౧౯౪౨) శుక్ర, శని, ఆదివారములందు

(వరంగల్లుస్టేషనుకు ౪ మైళ్లదూరమున నున్న)

ధర్మవరము అను గ్రామములో జరుగును

అధ్యక్షులు: శ్రీమాదిరాజు రామకోటేశ్వరరావుగారు

(హైకోర్టువకీలు)

ఆహ్వాన సంఘాధ్యక్షులు: శ్రీ పరచ రంగారావుగారు

(హైకోర్టువకీలు)

మహిళా సభ

అధ్యక్షురాలు: శ్రీమతి సి. రంగమ్మ ఓబులరెడ్డిగారు

ఎల్లరు పాల్గొనుడు

కా. వి. [illegible]

గొబ్బుగుర్తి రైతులకు పెద్దపులివలన నష్టములు

గొబ్బుగుర్తి వరంగల్లుజిల్లా [illegible]లో ఖమ్మముకు (౧౮)పదునెనిమిది మైళ్ళదూరమున కలదు. ఈగ్రామముచుట్టుప్రక్కల ఎటుకైనచూచిన రెండుఫర్లాంగులదూరము అడవికలదు- అట్టిఅడవిలో పెద్దపులికలుగజేయునష్టములుచెప్పనలవికాదు- పశువులనుయీ మేతలేనికేసవికాలమున మేతకొరకువదలిపెట్టినపుడల ఒక్కొక్కరోజు (౨)(౩)పశువులనుబట్టి చంపితింటున్నది- అదిచంపినగొడ్లను సుమారు (౪౦) (౫౦)గజముల దూరమునకీడ్చుకొనిపోయి చల్లని మరుగుఅయినపొదలలోపెట్టుకొనికూడతింటున్నది- ఈగొబ్బుగుర్తిగ్రామములో ౭-౨౩-౭ ౧౩౫౧ఫసలీ మొదలుకొని ౭-౮-౯-౨౩౫౧ఫసలీవరకు సుమారు ౧౦,౧౨పశువులనుబట్టిచంపినది. ఈపెద్దపులివలన కొంతమంది రైతులకు సేద్యమునకు ఎడ్లులేకదుఃఖించుచున్నారు,

పెద్దపులివలన నష్టములు ఇట్లుండగానేగో అనుఒకటిరాత్రి ౯,౧౦గంటలమధ్య గ్రామములోనికిప్రవేశించిఅవుదూడలను మేకలను మొదలైనవాటినిఎత్తుకొనిపోవుటకై వచ్చి తింటూవున్నది దీనివలనకొన్నినష్టములుకలుగుచున్నవి. ఈ రెండు మృగములవలన మాకుచాలనష్టములు కలుగుచున్నవి-

ఇట్లు,
ఒక గ్రామవాసి

పెద్దనాయకులు తొలగియుండుట
(విశేషి)

మహబూబునగరుజిల్లా చతుర్థాంధ్రమహాసభ బండ్రవల్లిలోజరిగినదిఅందుశ్రీయుతజానపాటిసత్యనారాయణగారు ఆంధ్రమహాసభ దానివలన ప్రయోజనములు అనువిషయముపైగావించిన ఉపన్యాసములోనిభాగములు ఇట్లున్నవి-

"ఈవిషయమునుగూర్చి సాధారణముగాప్రతి మహాసభలోను మాడపాటి హనుమంతరావుగారి వంటి నాయకశ్రేష్ఠులు ఉపన్యసించుఆచారముండెను కానినేడు మనమీసభలో ఆనాయకుల దర్శించు భాగ్యములేనందున "పెద్దలందరిచావగా పెద్దరికము మాకొచ్చెను"[illegible] శ్రీయుమహాసభలో స్వర్గీయఆంధ్రరత్న గోపాలకృష్ణయ్యగారుసుడివినట్లు ఈనాడుమన పెద్దలు [illegible]పోయినందున నావంతున ఈవిషయమును ఉపన్యసించుటకవకాశమువచ్చినది- మన పెద్దలు బ్రతికేయున్నారందురా? ఏరి! అమాడపాటివారు,మందుములవారు, బూర్గులవారు,మురహరివారు, ఆమంగళముకొంచుగాక వారు హైద్రాబాదులో పదవులైయున్నారు-అయితే ఈ మహాసభకురానికారణమేమందురా! వారలిన్నియు ప్రయాసలతో ర్పి నిరంతరకార్యదీక్షతో పెంచి పెద్దచేసినఆంధ్రసంస్థనుక్రమముగానచివి తమ కన్నివిల్లుడురోలేదో, బ్రతికియుండిగనే చూడదలంచి బరువుభారమునమపైనిడి మనపర్యటనమంచుచూ హైద్రాబాదునందు దృశ్యాదృశ్యతేజోమయులైయున్నారు గావతిద్దినములు బ్రతికియున్నవారికేగాని చచ్చినవారికిగాదను మహాబ్బ[illegible] సగాతీనసోదర మతానుసారము వారల(అస్థితీఘలు) రానందుకుమనవిచారమును తెలుపుచూ, వారిఅడుగుజాడలనడిచి వారిసృష్టికి స్థాయిత్వము, వారిఆత్మకుశాంతికలిగింతుముగాక!

నోటు:-అనాడు అంగదేంద్రుని మొరాలించి శ్రీమహావిష్ణుప్రత్యక్షమైనట్లు ఈనాడుమనజానపాటివారి ఆక్రందనమాలించిరాయన్నట్లు మొన్న దుమంబత్సరముక్రింద కదలివచ్చిన మాడపాటి. మందుములబూర్గులవారుకిద్దీ హైద్రాబాదుజిల్లాసంఘముద్వారా స్థాయిసంఘ సభ్యులుగా ఈ ౧౦-౮-౫౧ఎన్నుకొనబడినారు, గానమరల పెద్దరికముభారికిఇదిలి పిన్నలుప్రక్కకు తొలగవచ్చును.

మహబూబునగరముజిల్లాఆంధ్రమహాసభ

ఆంధ్రమహాసభయొక్క మహబూబు నగరం ప్రతినిధులసమావేశము ౯-౮-౫౧ శ్రీ యం-రామచంద్రారావుగారి అధ్యక్షతలోజరిగి స్థాయిసంఘమునకు ఈక్రిందివారుసభ్యులుగాఎన్నుకొనబడిరి.

యం-రామచంద్రరావు, చిక్కడపల్లి రామచంద్రరావు, కె-రామచంద్రరావు, పి హనుమంతరావు, చక్రపాణిసర్వరాజు, డి నరసింగరావు, సురవరము వెంకట్రామరెడ్డి ఖండేవరసింహ్మలు, వెంకటనారాయణరెడ్డి యం-సుబ్బారావు.

యుద్ధకారణముచేత ముందుఏర్పడు పరిస్థితులలో ప్రత్యేకమగుఫౌజ్దారీఅధికారములను మ. ఘ. వ-నిజాంగారు కోర్టులకుప్రసాదించినారు- శత్రువు రాష్ట్రముపైన లేక చుట్టుపట్టునుండు రాష్ట్రాలపై నపడినప్పుడే యీకొత్తఅధికారాలు అమలులోనికివచ్చును-అప్పుడు ఈకోర్టులు మూడువిభాగాలుగా ఉండును

(౧) ప్రత్యేకకోర్టులు, (౨)సర్సరి (౩) ఖాస్ కోర్టులు

"నేషనల్ హెరాల్డ్" సంపాదకునకు శిక్ష

లక్నో నగరములోని "నేషనల్ హెరాల్డు" ఆంగ్లపత్రికకు సంపాదకులయిన కోటంరాజు రామారావుగారిమీద లక్నో న్యాయస్థానమందు ఒక అభియోగము తేబడెను. శ్రీ ఫీర్యాది, లక్నో క్యాంపు జైలు సూపరింటెండెంటుగా నుండు సి. యస్. వెడ్డి అనువారు.

పైపత్రిక ౧౯౪౧ ఆగస్టు ౨౮ తేదిసంచికలో "లక్నో క్యాంపుజైలులో అటవిక న్యాయం" అను శీర్షికక్రింద ప్రకటింపబడిన వార్తను, అదే నెల ౨౭ తారీఖున సంచికలో "కారాగారమా అరణ్యమా?" అను సంపాదకీయమును పురస్కరించుకొని యీ అభియోగము తేబడినది.

ఈకేసుయొక్క విచారణ యీ నెల ౧౨వ తేదిన ముగిసి తీర్పు చెప్పబడెను. డిస్ట్రిక్టు మేజిస్ట్రేటుగారు శ్రీ రామారావుగారిని దోషిగా నిర్ణయించుచు ౬ నెలలవిడి ఖైదు, ౭౫౦ రూ. జరిమానా, జరిమానా చెల్లించనిచో మరిమూడు నెలల కారాగారవాసము విధించినారు.

ఈ తీర్పునకుపూర్వము జారీఅయిన దరువు రామారావుగారిని నిర్దోషిగా నిర్ణయించిరి.

ఈతీర్పుపై జొడీషియల్ కోర్టు ప్రధాన న్యాయాధిపతి సమక్షములో అప్పీలుచేయగలరు.

"విభూతి" వార్త

నూతన సంవత్సరాది సంచిక

"విభూతి" పత్రిక ఇకముందు సరిగా ప్రకటింపబడగలదు. ఆగిపోయిన ముందు రాబోవు నూతన సంవత్సరాది సంచిక వెలువడగలదు. కవిపండితులు తమ వ్యాసములను ఆషాఢశు॥ ౧౦ లోపుగ అనుగ్రహింపవలెనని ప్రార్థన.

మనరాష్ట్రపు గ్రంథాలయములన్నియు ఇకముందు కథలవ్యామోహమును తగ్గించుకొని విజ్ఞానముగల పత్రికలను చదువుట కలవాటుపడవలెను. విభూతివంటి సాహిత్యపత్రికలను శ్రద్ధతో ప్రోత్సహింపనిచో ఎవరిదప్పు?

సాహిత్యగోష్ఠివారు మరొక పత్రికను ప్రకటింపదలంచినారట! ఇది యొక సువార్త. వారు మాకు చందాదారులను చేర్పించినచో వారి సభ్యుల వ్యాసములను "విభూతి" యందు ప్రకటింపగలము. యువకులందరు కలసి విజ్ఞాన అభివృద్ధికై కృషిచేసినప్పుడే ఒక యాదర్శమును ప్రచారము చేయగలరు. "విభూతి" యొక్క పరిపూర్ణముగ వెలువడగలదు. సంవత్సరచందా ఎప్పటివలెనే రెండున్నర రూపాయలే!

సంపాదకుడు, విభూతి
సికింద్రాబాదు

బ్రిటిషు సామ్రాజ్య సేనల సమయములో ౧౯౪౨ లెంపుగా సైన్యము చేరవలెను. బ్రిటిషు సామ్రాజ్య సేనలలో వారు [illegible] బ్రిటిషు ప్రభుత్వపు ఉద్యోగులై [illegible] కొన్నర్థమైనట్లు బ్రిటిషు ప్రభుత్వపు ప్రధాన [illegible] తెలియజేసినారు. [illegible]

దేశనాయకత్వము వహింప మహాత్ముని సంసిద్ధత

మీరాబెనుగారి పర్యటనములోని పరమార్థము

బెజవాడ, మే ౧౧

(నిన్న మీరాబెన్ గారు (గాంధిగారి శిష్యురాలు) బెజవాడవచ్చి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుపంతులుగారితో రెండుగంటలసేపు మాట్లాడిరి. మీరాబెను గారు ఈదినము దయము ఒరిస్సా రాష్ట్రములో సంచారము చేయుటకు పోయిరి. గాంధిగారు నాయకత్వము వహించుటకు పూర్వదేశము నందున్న అన్ని ప్రాంతముల పరిస్థితులు తెలుసుకొనగోరుచున్నారట. అందుకని ఆయనయొక్క అనుయాయులను దేశమునాలుగు వైపులకు పంపుచున్నారు. గాంధిగారుస్వయముగా బొంబాయిపోవుచున్నారు. మీరాబెనుగారు నిన్న రాత్రి బులుసు సాంబమూర్తి గారితోకూడా ౨గం. సేపు సంప్రదించిరి. ఆంధ్రపత్రిక

సికింద్రాబాదు గుమాస్తాల సంఘము

చిత్రభాను సంవత్సరాది బుధవారంనాటి బహిరంగ సభయందు ఒక తీర్మానము ఆమోదింపబడినది. ఆ తీర్మానమునందు నాలుగు విషయములను యజమానులకు నివేదించినారు. ౧. గుమాస్తాలు తమ కుటుంబములను రక్షిత ప్రదేశములకు చేర్చుటకో జీతము మినహాయించకుండ సెలవులు యివ్వవలెను. ౨. యజమానులు రక్షిత ప్రదేశములందు వ్యాపారము చేయదలచినచో వారి కై పనిచేయుచున్న గుమాస్తాలు వెళ్ళవలెను. లేకుంటే అవసరము లేదు. ౩. యజమానులవెంట వెళ్లు గుమాస్తాల కుటుంబప్రయాణ వ్యయము యజమానులు భరింపవలెయును. ౪. వ్యాపారము నిలిపివేసిన యెడల యజమానులు తమకుకొంతము గుమాస్తాలందరికిని తక్కువలో తక్కువ మూడునెలల జీతము ముందుగానే, ఒకేసారి యివ్వవలయును. పైకోరికలు యజమానులకు తెలిపి సఫలతపొందుటకై గుమాస్తా సంఘకార్యకారిణీసభవారు కృషిచేయుచున్నారు.

స్థాయిసంఘసభ్యుల ఎన్నిక

హైద్రాబాదు తేదీ ౧౨—

ఈరోజు ఆంధ్రమహాసభా స్థాయిసంఘకార్యాలయములో శ్రీ పి. శ్రీనివాసరెడ్డిగారి అధ్యక్షతన హైద్రాబాదుజిల్లా సంఘపక్షమున స్థాయిసంఘ సభ్యులనెన్నుకొనుటకై ప్రతినిధులు సమావేశమై దిగువ ప్రకారము ఎన్నుకొనిరి.

౧. శ్రీయుతులు మాడపాటి హనుమంతరావు ౨. మందుముల నర్సింగరావు, ౩. బూర్గుల రామకృష్ణారావు ౪. పి. శ్రీనివాసరెడ్డి ౫. వెల్లుర్తి మాణిక్యరావు, ౬. సయ్యదు ఇలంబాత్ బహద్దర్ గౌర్ రాజకృష్ణ ౯ దత్తాత్రేయశర్మ ౧౦ అరిగె రామస్వామిగార్లు.

సినిమా ఎగిబిటర్ల పక్షమున సయ్యద్ మహమూద్, బొరావర్ మల్ మోతీలాల్ మున్నగువారు గౌ॥ రాజా ధర్మకరణ బహాదర్ గారివద్దకు పోయినప్పుడు పురపాలక సంఘమువారు తలపెట్టియున్న వినోదాలపన్ను విషయమున తమ అపేక్షను తెలిపిరి. ధర్మకరణ బహదర్ గారు శ్రద్ధగా విని ఆవిషయము నాలోచింతుమనిరి.

...

మాకీ సయ్యద్ ఓ సాహాబ్ హాలకీసీ ఆనేవారి బిడ్డవివాహములో మనుంద నిజాము గారును ప్రధానామాత్యులును అధికారులును సాగ్గొనిరి.

సికింద్రాబాదులో బూస్తుమహదేవు గారికిని భా బ. అల్లావుద్దీన్ గారికిని ధాన్యపు దుకాణములు స్థాపించుటకు సెలవిచ్చినారు. ధాన్యముల ధరలు చాలా పెరిగినందున నీరు తక్కువ ధరలలో అమ్ముదురు.

... ...

గిర్దావరు గారు అవియాత్ అడవిశాఖ అబ్కారీ కరోడ్ గిరి మున్నగు మాల్గుజారిశాఖ లన్నింటిలో మురాఫాలు వినుటకు అధికారమియ్యబడినది

నిజాంరాష్ట్ర నవమాంధ్ర మహాసభ కార్యక్రమము

౧౯వతేది సాయంత్రము ౫ గం. ౩౦ నుండి ౬ గం. వరకు ౯ గం. నుండి ౧౨ వరకు విషయనిర్ణయసభ (మహాసభ పెండాలలో). ౨౦వ తేదీదయము ౯ గం. నుండి ౧౨ గం. వరకు మహాసభాధ్యక్షులు ఊరేగింపు. సాయంత్రము ౩ గం. నుండి ౬ గం. వరకు విషయనిర్ణయసభ సాయంత్రము ౯ గం. నుండి ౧౧ గం. వరకు మహాసభ మొదటి సమావేశము. ౨౧వ తేదీ ఉదయము ౯ గం. నుండి ౧౦ వరకు వ్యాయామ ప్రదర్శనము ౧౦ నుండి ౧౨ వరకు మహాసభ రెండవ సమావేశము పగలు ౩ గం. నుండి ౬ గం. వరకు మహిళా మహాసభ మొదటిసమావేశము సాయంత్రము ౬ గం. నుండి ౯ గం. వరకు మహాసభ మూడవ సమావేశము ౨౨వ తేది ఉదయము ౯ గం. నుండి ౧౦ వరకు వ్యాయామ ప్రదర్శనము ౧౦ గం. నుండి ౧౨ వరకు మహాసభ నాల్గవసమావేశము పగలు ౩ గం. నుండి ౬ గం. వరకు మహిళాసభ రెండవసమావేశము సాయంత్రము ౭ గం. నుండి ౧౦ వరకు మహాసభ తుదిసమావేశము.

చిర్రావూరి రామచంద్రరావు,
డి. రామారెడ్డి,
స్థాయిసంఘకార్యదర్శులు

అంజుమన్ తెహ్జీబుల్ ముస్లిమీన్ సంఘముయొక్క కార్యకారిణీసభవారు నేటి సమావేశమై వివిధవిషయములనుగూర్చి చర్చించిరి. సర్కారీజిల్లా సభలలో ముసల్మానులకు తగినట్టి ప్రాతినిధ్యము లేనందున వాటిని ప్రతిఘటించవలెనని తీర్మానించిరి. మరియు హిందూ ప్రజామండలి వారును అర్యసమాజమువారును సర్ స్టాఫర్డ్ క్రిప్స్ గారు హిందూస్థానమునకు వచ్చినకాలములో ప్రభుత్వమునకు వ్యతిరేకముగా ఒక మెమొరాండము పంపుకొన్నారు. యుద్ధకాలములో రాజకీయాందోళనము చేయుచున్న హిందువులు ఏర్పాటుచేసుకొని మరలయిట్టివిధముగా చేయుటకు ప్రయత్నించినందుచేత యీవిషయములో అధ్యక్షులగు నవాబుబహద్దరు యార్జంగుగారు తగువిచారించి తగినవిధముగా వ్యవహరించుటకు అధికారమియ్యవలెనని తీర్మానించిరి.

హైద్రాబాదుబజారు ధరలు

౧౬—౫—౧౯౪౨.

పల్లా ౧కి ౧౨౦ సేర్లచొప్పున ధరలిచ్చబడినవి.

వస్తువు	పల్లా ౧కి ధర
	రూ. అ. పై.
కొబిడి సాంబల్లు	౨౬ నుండి ౨౯౪ వరకు
కంబల్లు	౨౫౧౦
ఫిల్లిపీసాలు	౨౩ ౪ ౦ ౨౪౧౦
రాంసాగర్లు	౨౨౨—౨౩
నాసక్రోం	౨౫, ౨౩ పాతవి
,,	౨౪ ౦ ౦ పాతవి
అర్కాటి	౨౩౧౦ ౨౪ కొత్తవి
,,	౨౪ ౦ ౦ పాతవి
కోసామణి	౨౨౪ ౨౨౪
బుడుములు	౨౧ ౦ ౦, ౨౦౪
కేశావర	౨౦, ౨౧౪ వరకు
గోధుమలు	౨౬౪
షర్బతి	౨౪ ౪ ౦ అన్నిరకములు
బన్సి	౨౫—౨౬ వరకు
అన్కారి	౨౬ ౪౨
పోటిసా	౨౪—౨౫
ఎర్రగోధుమలు	౨౨ ౨౩
తెల్లజొన్నలు	౧౦౧ నుండి ౧౦౪ వరకు
పచ్చజొన్నలు	౧౦౯౪
శనగలు	౨౪౪ — వరకు
కందులు యేర్రవి	౨౨ ౨౪
మినుములు	౧౩ ౯ ౦
అలచందలు	౧౯ ౧౬౪
సజ్జలు	౧౨ ౦ ౦
పప్పులు	
శనగ పప్పు	౨౪—౨౫
కంద ,,	౨౪, ౨౪ ౯ ౦
సిరిశనగ ,,	౨౪ ౨౫
అంక ,,	౨౦ ౦ ౯, ౨౧
మినప ,,	౨౧ ౦ ౦ ౧౮౪
పెసర ,,	౨౫ ౦ ౦
బెల్లము	౨౨ ౨౪ వరకు
ఉప్పు	౧౬, ౧౨ ౯ ౦
వ్రల్లిగడ్డ	[illegible]
వరుసగుండని ౩౨ నుండి ౪౫ వరకు కొత్తవి	
చక్కెర మణుగు (౪౦ సేర్లు)	
జావా ,,	౧౪ ౦ ౦
బొంబాయి ,,	౧౬ ౦ ౦
మద్రాసు ,,	౧౩ ౧౫ ౦
నిజామాబాదు ,,	౧౩ ౧౬ ౦
ఎర్రచక్కెర ,,	పల్లి ౨౨౨ ౨౫,
నల్లచక్కెర ,,	౪౦ ౪ ౪ — ౮౪
ఎల్లిగడ్డ మణుగు ౧౬ ౪	
అల్లం ,,	౫౪, ౬
	మణుగు ౧౨ సే.
కొబ్బెరనూనె ,,	౫ ౯ ౦
కుసుమనూనె ,,	౫ ౦ ౦
మంచినూనె ,,	౪ ౪ ౦
వేరుసెనగనూనె ,,	౪ ౪ ౦.
కిరోసిన్ (గ్యాస్) ,,	డబ్బా ౧కి [illegible]
నెయ్యి మణుగు ౪౦ సేర్లు	
బిదర నెయ్యి ,,	౬౫ ౦ ౦
తెలంగాణా ,,	౫౦ ౦ ౦
వనస్పతి డబ్బా ౧కి ,,	౧౧ ౬ ౦
ఆముదాలు ఒక్క ,,	౧౧ ౬ ౦
[illegible] ,,	౯ ౪ ౦
పప్పు ,,	౧౨ ౦ ౦
[illegible] ౧కి	[illegible]
[illegible]	[illegible]
,, ౧కి	౦ ౧౨
నారశా ౧కి	పాలి [illegible]

నారికళం

నారికళ్ళు ౧కి	౧౬ ౧౧ ౬
కల్లాతా వోలీలు	౧౬ [illegible]

కిన్ని వస్తువులధరలు ఇదివరలో నున్న ధరలకన్న ఎక్కువ మారలేదు.

బొంబాయి ధరలు

(నిన్నటి ౧౬ వ తేదీన)

రూ. అ. పై.

(మే ౧౫ వ తేదీన)

కంధ్యతాయారు, రెడిమేడు [illegible]

,, (నవంబరువాయిదా) కు ౧౧౦౦కి [illegible]

[illegible]

గ్రామాలకు పట్టణ ప్రజల వలస

కొన్ని సందేహాలకు మహాత్ముని సమాధానము

హరిజన్‌లో గాంధి మహాత్ముడు గ్రామాలకు పోవుట విషయమై ఒక దరితకు వ్రాసిన లేఖకు సమాధానము ప్రకటించినారు-

"శత్రువులు విమానములు దేశనగరాలమీదను పట్టణాలమీదను బాంబులను వేయుటకు ఎక్కువ అవకాశములున్నవో అనగరాలలోను పట్టణాలలోనున్న ప్రజలు గ్రామాలకు వెళ్ళవలెనని మీరు లివరకు వ్రాసినారు- పట్టణాలకంటె గ్రామాలు యెక్కువ సురక్షిత స్థలములని మీ అభిప్రాయమా? నగరములలో నుండువారికంటె గ్రామాలలోనుండువారికి వెడదు చాలా హెచ్చుగా నుండును- గ్రామాలలో పోలీసు నిబ్బంది చాల తక్కువ అందువల్ల దొంగలకు దోపిడిగాండ్రకు గ్రామాలల్లో వెల్లప్పుడు చాల భయపడుచుందురు- పట్టణాలను వదలి గ్రామాలకు పోవుట కాలుచున్న పెనము మీదనుండి మండుచున్న అగ్నిలో పడుటవంటిది కాదా" అని ఆ లేఖ వ్రాసినవారడిగిరి.

మహాత్ముడిట్లు సమాధానమిచ్చినాడు:-

"గ్రామాలలో నివసించువారికి ఉపద్రవము లేకయుండగలదన్న కారణమువల్ల పట్టణాలలోనివారు గ్రామాలకు పోవలెనని నేను వ్రాసియుండలేదు ప్రజలు భయపడి పారిపోవుటకును నాసలహాకును యేమియు సంబంధము లేదు- సైనికాధికారుల అభిప్రాయము ప్రకారము గూడ నగరాలలోనుండియు ప్రజలు గ్రామాలకు వెళ్లుటయే ఉత్తమమయిన పద్ధతియనియిప్పుడు మరింత బాగుగా వెల్లడియైనది.

గ్రామాలలో నుండువారికి మీరు వ్రాసిన కష్టములన్నియు యున్నమాట నిజమే- పట్టణమునుండి ప్రజలు గ్రామాలకు వెళ్ళవలెనని నేను నలహా చెప్పుటకిది గూడ ఒక ముఖ్యమైన కారణమే- నగరాలలో నివసించు ప్రజలలో చాలమంది ధనవంతులగుటచే గ్రామాల ప్రజలలో ధైర్యమును కలుగజేయ కపోయిన మరెవరు కగలరు? పట్టణాలనుంచి గ్రామాలకు వెళ్ళునట్టి అనేకులు మొదలైన వారికి కొన్ని గ్రామాలలో వున్నవారికందరికి దుకుపర్యవేక్షణము చేయవలెను- వైద్యశాలలు ... ప్రజలకు సేవచేయవలెను-

బెంగాలులో గంట పద్ధతి రద్దు

బెంగాలు ప్రభుత్వమువారు రామాలుగా క్రొత్త పద్ధతిని ఏర్పాటుచేసికొనియుండిరిగదా, ఇప్పుడు భారతసేనాధికారులు ఈవిధముగ బెంగాలులో ఒకపద్ధతి కక్కక భాగంలో ఒకపద్ధతి యుండుటవల్ల గందరగోళము గానున్నదని చెప్పుటచే బెంగాలు ప్రభుత్వమువారు ... నుండి క్రొత్త పద్ధతిని తీసివేయుటకు ఆజ్ఞ చేసినారు.

ఇండియాకు అమెరికా నుండి విమానాల ప్రవాహము

భారతదేశానికి తానుపోయినపనిని గురించి సర్ స్టాఫర్డ్ క్రిప్సు గారి పర్సనల్ అసిస్టెంటు అగు గ్రాహాం స్ప్రై గారు మేనెల 8 వ తేదిన వాషింగ్టను నగరములో పత్రికలవిలేఖరులతో సంభాషించుచు, "అమెరికావారి విమానాలను, బ్రిటిషువారి విమానాలను అధికముగా ఇండియాకు పోవుచున్నవి- ... జపానువారి దండయాత్రి నెదిరింపగలదు-" అని చెప్పిరి- శత్రువుకు దౌర్జన్య రహితమైన ప్రతిఘటనవల్ల గూడ ఆటంకము కలుగును గాని ఇట్టి చర్య ఫలితము చాల తక్కువ యనిరి, ఇపుడు భారతదేశములో నెలకు 1,000 మంది సేనలో క్రొత్త క్రొత్తగా చేరుచున్నారనిరి-

... ...

భారతదేశానికి అమెరికాసంయుక్త రాష్ట్రములనుండి వచ్చినసలహా రాయబారుల సంఘమువారు తమ ప్రభుత్వానికి భారతదేశానికి కావలెసిన యంత్రపరికరములనుగురించి అంకిఫారములను అప్పజెప్పించినారు-వీటిని వేగముగా విమానాలలోగాని, ఓడలలోగాని పంపించవలెనని వ్రాసినారు-ఈ రాయబారవర్గమువారు ఇంతవరకు చేసిన విచారణ వల్ల తెలిసిన శిఫారసులను తీసుకొనినారు- ఇండియాకు కొందరు యంత్ర సంబంధము లైనవిశేషములు తెలిసిన ప్రవీణులను పంపించవలెనని కూడ వారు వ్రాసినారట-

ఈ రాయబారవర్గపు నాయకుడగు హెన్రీ గ్రాడే గారు మేనెల 8 తేదిన బొంబాయిలో సంభాషించుచు అమెరికావారిపుడు "అరువు కవులు" పద్ధతి క్రింద భారతదేశానికి పంపించే సహాయమునకు ప్రతిఫలముగ యుద్ధానంతరము అమెరికానుండి భారతదేశానికి పంపబడు వ్యాపారవస్తువులపై సుంకమును తగ్గించవలెనని కోరుచున్నారనుమాట ఉత్తమాటలని చెప్పిరి- అమెరికావారు కోరునది యంతయు యుద్ధానంతరము ఉదారమైన వాణిజ్య విధానమును అవలంబించవలెననియే మాత్రమే అని గ్రాడీ గారు చెప్పిరి-యుద్ధానంతరము ఇతరదేశాలనుండి వ్యాపారార్థము వచ్చు సరకులమీద అవరోధములు వేయు పద్ధతిగాని, ఎట్టి నిరోధముగాని లేకుండ ... పద్ధతి ... అవలంబించుట మేలని గ్రాడీ గారు సూచించిరి-

ఇప్పుడు అమెరికావారు భారతదేశానికిచ్చుచున్న దానిని, భారతదేశము తనకు ... కరకులరూపమున చెల్లించు పద్ధతియే అమెరికా కోరుచున్నదనిరి-

ఇప్పుడు భారతదేశానికి పంపబడినదిగ వ్రాసిన యంత్రపరికరములు యుద్ధమునకు తర్వాత అవసరమైనపరిశ్రమలకు గూడ ఉపయోగించగలవని గ్రాడీ గారు చెప్పిరి-

సింధుశాసనసభ్యుని హత్య

సింధురాష్ట్ర శాసనసభలో సభ్యుడైన షేట్ సీతల్దాసు గారు మేనెల 8 తేదిన తమయింట నిద్రించుచుండగా వారి రైతులు (వారిలో చాలమంది హరులు) వచ్చి తాంషో జిల్లా ... సంబంధించిన భూమి వివాదము వచ్చినది కొట్టిరాతలు చేసిరి- సీతల్దాసు గారు తుపాకిపట్టుకొని అరైతులవెంట పొలానికి పోయిరి- అక్కడ రైతులను హరులు ఆవారిని ముట్టడించికొట్టిరి, సీతల్దాసు గారుకు పెకిల్పగా ఇరువురు వచ్చిరి- కానితుదకు అందరును సీతల్దాసు గారిని విపట్టుకొని చంపిరి. ఇదివరలో రొహ్రీ వద్ద ఇల్లీ హరులు హాచ్. యస్. పామానిఅను సింధుశాసనసభ్యుని కాంగ్రెసు పక్షము యునిచంపియున్నారు.

... ...

సీతల్దాసు గారికి తెలవ తెచ్చియిచ్చిన వానిని అరెస్టుచేసినారు-

సింధు ప్రధాని అల్లాబక్షు గారు నవాబుషాలను జిల్లాలో ఈ హత్యవిషయమును ప్రస్తావించి ఇట్టి తప్పులను చేసినవారిని పెరువనిడిపించుకొనవచ్చునని తలపించున్నవారలు వలదియాపలగుననిరి- తాను మంత్రివర్గమునుండి వెళ్ళిపోయినప్పటికిని పగారో పీరుగారిని గాని వారిఅనుచరులనుగాని ఇట్టివిషయములందు దాక్షిణ్యముతో చూచేలేదని చెప్పిరి- హుర్లతో పోరాడుచున్న పోలీసువారి దలుటవల్ల మంచిపరిస్థితులు సింధురాష్ట్ర ప్రజలకేర్పడగలిగిన హోరాటమునప్రాణము నపదలుటకైనను వెనుదీయననివారు చెప్పిరి-

హిందూ మహాసభ సంబంధీకుల శాసనోల్లంఘనము

పాట్నాలో మేనెల 8 తేదిన హిందూ మహాసభ కార్యకర్తలు శాసనోల్లంఘనము ఆరంభించుటకు ... నిషేధించగా ... హిందూ మహాసభవారలదాని నుల్లంఘించి వరుసగానిం ... 8 మంది అరెస్టు చేయబడిరి- అందులో ... విడుదల చేయబడినారు,

ప్రభుత్వపు కోరికకు జవహరుగారి నిరాకరణ

పండిత జవహర్లాల్ నెహ్రూ గారుఇచ్చిన ఒక ఉపన్యాసమునుండి జాతీయపత్రికలవారు (ఫ్రంటు) కోరలేని ఒక వాక్యమును వాడు కొనుటకై ప్రభుత్వాధికారులు అనుమతికోరగా నెహ్రూ గారు నిరాకరించినారు, వాడుకొనుటచేత వారలు వారి ఉపన్యాసమునుండి అక్కడదకు వాక్యమును ఇక్కడదకు వాక్యమును తీసికొని ప్రచారముకొఱకు ఉపయోగించుటను జవహర్లాలు గారాక్షేపించిరి

ఆంధ్రదేశములో నెహ్రూ రాజేంద్రుల సంచారము.

ఈమధ్య జరిగిన అలహాబాదు కాంగ్రెసు వర్కింగు కమిటీ సమావేశమునకు హాజరయిన విశాఖపట్నం జిల్లా కాంగ్రెసు నాయకులు శ్రీయుతులు వి. వుండరీకాక్షాచారి జి.వి. రమణమూర్తి గారలు రాజేంద్రప్రసాదుగారిని కలుసుకొని విశాఖపట్నం జిల్లాలో సంచారముచేయుటకు ఆహ్వానించిరి- ఇందుకు వారు అంగీకరించిరి- త్వరలో సంచార కార్యక్రమము జరుగునని తెలియుచున్నది- పండిత జవాహరిలాల్ నెహ్రూ గారుకూడ విశాఖపట్నంజిల్లా యితర ఆంధ్రతుర్కశాస్త్ర జిల్లాలలో సంచారము గావింతురని తెలియుచున్నది-

వస్తువులను పాడుచేయు పద్ధతికి బొంబాయి కార్పొరేషను ఆక్షేపణ

బొంబాయినగరపు కార్పొరేషనువారు మేనెల 8 తేది నాటిసమావేశములో ఆమోదించిన ఒక తీర్మానములో ఇతరదేశాలలోవలె సైనికశాఖ భారతదేశములో వస్తువులను నాశనముచేయు పద్ధతి ఈదేశానికి తగదని అభిప్రాయపడినారు-ఈతీర్మానమును ఇండియా ప్రభుత్వమునకును, బొంబాయి ప్రభుత్వమునకును తెలియజేయుటకై మేయరు గారు కోరబడినారు-

బర్మాలో స్థితి

బర్మానుండి ఢిల్లీ చేరుకొన్న బర్మా గవర్నరు ... బర్మాలో యుద్ధము ప్రారంభమైనప్పటినుండి ... బర్మాలో ... పోయినవారి ... బర్మాలో ... చెప్పిరి-

ఫాసిజమునకు కవుల ప్రతిఘటన

అభివృద్ధిమార్గంలో రచనలు చేయు భారతీయ సంఘం వారు అఖిలభారతమహాసభను మేనెల 10 తేదిలో ఢిల్లీలో జరిపెదరు. ఆ మహాసభయందువారు ఫాసిజమును ప్రతిఘటించుటకై బ్రహ్మాండమైన సైద్ధాంతిక నిరోధమును ఏర్పాటుచేయు విషయమును పాలోచింతురు. ఈ జాతీయాంతర్జాతీయ విషమస్థితిలో అభివృద్ధిమార్గమువలు పరించు రచయితల ధర్మమును నిర్ణయించుటకు సభ యత్నించును.

హరీంద్రనాధ చటోపాధ్యాయగారు

విఖ్యాతకవియైన హరీంద్రనాధ ఛటోపాధ్యాయ గారు ఢిల్లీలో అఖిలభారత రేడియోలో ప్రాముఖ్యము గాచేరారు- భారతీయ సంగీతములో ... సంగీతము హాలీవుడ్ ... సంబంధించి ఛటోపాధ్యాయ గారు ... వ్రాసిరి-

మద్రాసులో ఏ. ఆర్. పి. ప్రాక్టీసు

నాగరికులకు శిక్ష.

మద్రాసు కోటవారులలో మే 8 తేది రాత్రి 11 గంటలకు ... మంది ఒకగంటసేపు విమానదాడి హెచ్చరిక ప్రాక్టీసుజరుగు సందర్భములో వారుకోవలెనవారిని పట్టుకొని శిక్షించవలెనని పోలీసులకు ఆజ్ఞ లిచ్చినారు-

హరిజనుల పెండ్లి ఊరేగింపు నిషేధానికై గరువ పెట్టను

గుత్తి తాలూకా పుట్టకొండ ఫిర్కా- ... గ్రామములో మే 10 తేదిన హరిజనులు పెండ్లి ఊరేగింపు జరుపతలచిరి- సవర్ణహిందువులు ఆటంక పరచుటకు సిద్ధముగానున్న సంగతి తెలిసికొని వారుముందుగా పోలీసురక్షణకై డిస్ట్రిక్టు మేజస్ట్రేటుగారిని కోరిరి- సవర్ణహిందువులు ... పుట్టకొండ సబ్ మేజస్ట్రేటు గారివద్దకు వెళ్ళి పెండ్లి జరిగిన 10 దినములకు ఊరేగింపు హరిజనులు చేయుచున్నారనియు అక్కడ అల్లరులు జరుగుననియు ఫిర్యాదిచ్చిరి- ... ఊరేగింపు ... హరిజనులు ... శ్రీ. పి. సి. రాఘవ గారు ... అయిచ్చిరి-

సంయుక్తరాష్ట్ర పూర్వమంత్రి అరెస్టు

సంయుక్తరాష్ట్రములో పూర్వము కాంగ్రెసు మంత్రివర్గమున్నపుడు ఆదాయశాఖ మంత్రిగనుండిన రఫీఅహమ్మదు కిద్వాయి గారిని భారతరక్షణ నిబంధనల ... క్రింద ... మేనెల 8 తేదిన అరెస్టుచేసి జార్జిసెంట్రల్ జెయిలుకుగొనిపోయిరి-

ఊళ్లమీద జుర్మానాలు వేసే అధికారము

రాష్ట్రాల గవర్నరులకు వైస్రాయిగారు ఇచ్చుట

వైస్రాయిగారు క్రొత్త ఆర్డినెన్సు నొకదానిని చేసినారు-

దీనిచే ఊళ్ళమీద ఉమ్మడిగా జుర్మానాలను విధించుటకు అధికారము కొన్ని సేరములవిషయములో రాష్ట్రప్రభుత్వములకీయబడుచున్నది-ఏ ఊరిలోనివారలు గాని బ్రిటిషిండియా రక్షణకు గాని, యుద్ధమును చక్కగా సాగించుటకు గాని ఆటంకము కలిగించు తప్పుల సంబంధము కలిగియున్నారని గాని, లేక తప్పులను చేయుటకు పురికొల్పినారని గాని, లేక తప్పులతో సంబంధముగల వారలను తమ ఊరిలో ఉండనిచ్చిరనిగాని, లేక అట్టి తప్పు చేసిన వారిని కనుగొనుటకై తమ చేతనైన సహాయము నంతయు చేయుట లేదనిగాని, లేక అట్టి తప్పులను ఎవరుగాని చేసిరని రుజువుచేయుటకుగల సాక్ష్యమును బయటికి రాకుండ అణచివేయుచున్నారని గాని రాష్ట్రీయ ప్రభుత్వమునకు కనిపించినచో, ఆ ప్రభుత్వము ఆ ఊరి అంతటిమీదను జుర్మానా విధించవచ్చును-యుద్ధకాలములో రాకపోకలకోసర ముండు త్రోవలు భగ్నము గావించకుండ ... దీనిని ఉద్దేశ్యముతో ఈ ఆర్డినెన్సు చేయబడినదని ఇండియా ప్రభుత్వమువారు ప్రకటించినారు-

లాహోరులో విద్యార్థులకు గొరిల్లా పోరాటపు విద్య

పంజాబు విద్యార్థుల ఫెడరేషను పి. ఆర్. పి. వారలను, సివిల్ డిఫెన్సు వర్కరులను, గొరిల్లా యోధులను లాహోరులో తయారుచేయుటకు నిర్ణయించినారు, 100 మంది విద్యార్థులతో ... చేయబడుచున్నది-

పావురాళ్ళద్వారా సైనిక సందేశములు

ఇండియా ప్రభుత్వమువారొక ప్రకటన చేసినారు-ఎవరికి గాని ఏక్కడనైన పావురము కనబడినచో అదుపాడులోనికై ... వారు యెంతమాత్రము ... పావురము ... దగ్గరనున్న పోలీసు స్టేషనుకు చేర్చవలెను- భారతదేశరక్షణ విషయమై ... పావురముల ద్వారా సైనిక సందేశములు పంపబడుచుండును-

గోధుమలను చిల్లరగా అమ్మనన్నందుకు దావా

మహారాష్ట్ర పూనాజిల్లాలో ... అను కోమటివాడు ... గోధుమలను చిల్లరగా అమ్మనని ... 1000 రూ జుర్మానా విధించెను- ...

శ్రీకార్వేటినగర సంస్థానము హాలిపెద్ది వేంకటరాయకవి

వేణుగోపాల శతక గ్రంథకర్త

"కవి జయచంద్రుడు"

ఈసంస్థానము చిత్తూరుజిల్లాలోనిది. చాలనాటిదైనది. ఈసంస్థానాధిపతులనేకమంది పండితులను, కవులను, గాయకులను, శిల్పశాస్త్రజ్ఞులను, పోషించుచుండిరి. వారివారివిద్యలకై మెచ్చి రాజులచేనొసగబడిన అగ్రహారములను మాన్యములను, మేరలను, యిప్పటికినివారి వంశస్థులనుభవించుచున్నారు- అప్పటికవులలో నగ్రగణ్యుడీ హాలిపెద్ది వేంకటరాయకవి.

ఇతడు ౧౫౦౦ సం॥ ప్రాంతమున గుంటూరు ప్రాంతమునుండి ఈసంస్థానమునకు వచ్చెను. అప్పటిరాజాగారైన, వేంకటపెరుమాళ్ [illegible] గారు అనుకూలమైనవారు ఈకవిని విద్యకు మెచ్చి ఆస్థాన పండితునిగ నుంచుకొనిరి- ఇట్లుకొంతకాలము జరుగగా రాజాగారివద్దనుండుకొందరు పెద్దపదవులపొంది వసీయలు రాజాగారికివారి(కవి) పైననేరములు చెప్పిరి- అందుచే రాజాగారాకవి, "దేవిడీమాఫీని" (మరుఉత్తర్వుకరకొస్థానమునకు రాకుండునట్లు) ఉత్తర్వుచేసిరి- పిమ్మట తన నివాసస్థానమునందు గొప్పయుద్యోగముల పొందియున్నసీమలచేసిన ప్రశ్నలకు [illegible], "వేణుగోపాలశతకము"ను రచించెను- ఇందుల్పులకుగొప్పయధికారమువచ్చిన పెట్టుండువారినివిమర్శించుచు చక్కగ చెప్పెను- ఈ శతకవిశ్వము సరళమై, గ్రామ్యపదభూయిష్ఠమై, సర్వజనవేద్యమైయుండుటు ఈకవిచాలముద్దుగ వినుడ [illegible] మనకు తెలియుచున్నది- ఇతడు విద్యుత్కగ్రాహి, పండితుడని చెప్పవలయును- ఈ కవితాతిశాస్త్రము, వేదాంతము, జ్యోతిశ్శాస్త్రము సాముద్రికము మొదలగునవి బాగుగ తెలియునని ఈకవిరచన తెల్పుచున్నది- విస్తరభీతిచేసి వానిని [illegible] యిచ్చుటలేదు- ఈ 'వేణుగోపాలశతకము'న రెండువందలమూడు పద్యములు వ్రాయబడియున్నవి- శతకమునకు నూరుపద్యము లుండవలయును- ఇందుకుకారణము---ఈ రెండవ [illegible] పద్యములచే రాజపరివారముకు దోషము [illegible], తక్కినవానిచే రాజగణదోషములుచెప్పబడి [illegible] [illegible],

రాజాగారీకవినిరప్పించి, పుస్తకమును చూచి [illegible] తెలియజేసిన బహూకరించినందులకు వగచెను- ఆశతకమునంతటితో నంగీకరించునట్లు చేసెను- అందుచేత నేయాశతకమున నెన్నబడినవారు పద్యములే కన్పట్టుచున్నవి.

పిమ్మటనీకవికి రాజాగారు ౧౫౦౦ సం॥ "నవరసాలంకార శృంగారవాణీ విలాసపురమును" శ్రోత్రియముగా [illegible]- ఇప్పటికినీకవి వంశస్థుల అగ్రహారమునుభవించుచున్నారు.

ఈకవిచేసిన గ్రంథము లావణ్యశతకము: రాజాగారిపురుషనిరూపణము వర్ణించుచు [illegible] శతకముగా [illegible]- ఇందలి మొదటిపద్యము [illegible] గుచున్నది- "శ్రీమదిక్షుండ లక్ష్మీప్రసన్నుడు మాకరాట్ కులాంభోధి చంద్రుడు- పరగుడా వేంకటపెరుమాళ్ రాజేంద్రుడాగవాడు కొలువుతీర్చుండిదన్నుగని పౌలి పెద్దివేంకటరాయసుకవీంద్రు [illegible] ప్రేమమీరంగ [illegible]! సరసాంబు [illegible] శృంగారం [illegible] చతుర్వృత్తికరకంబాయప్పు! అవిరళ [illegible] దంతులనుంచి- [illegible] పద్యముల్ [illegible] మితస్పశతకకృతిచేయ [illegible] మకరందము లావణ్యసీమ!" వేణుగోపాలశతకము [illegible] చాలా సొగసున్నది- ఇందునుకొన్ని [illegible] ఉదాహరణము.

'పాకయిజనపతకు [illegible] కిరీటము పెట్టి [illegible] తెలుగుపాద్యుడిగాడ [illegible] శృంగారరీతులు చేతగాక, గ్రామ్య దేశ్యమ్ముల క్రమము తెలుగక [illegible] గాదు సరసీరాక, పెనుమమాటలదొంతి పేర్చుచు సాధారణము తెనయత్నిపయోగముల్లేక, ఒకరి కవితంబుగనిపోక [illegible] కవి [illegible] మారితోగొట్టుచుటు, కొనచెప్పిదపద్యముల్ నీమకరం.,"

ఈవేణుగోపాలవిషయమ్మునందు చేరకో కార్య రూపముగ కొంగ్రంథమైనవ్రాయదల్చెను- మరియుశీకవిశేషముల [illegible] కవి [illegible]

క్కుడుట యొక్కింటిశతయుదాహరణము.

ఈకవిగారిబ్రతికొద్దుప్రక్కయింటివారి పెరటిలోనిదిక్కుడుచెట్టును పూర్తిగా నేయుటచే వాయింటియావిడ యీకవిని దా తిట్టెనదట. ఈకవికాంతుడై "అమ్మా మీకుకలిగిన కష్టమునిచ్చెదను- మన్నింపవలెనని" ప్రార్థించెను- ఆమె ఈకవిమాటలను లెక్కింపక తనఘోరతిట్లను తిట్టుచునేయుండెను. అందులకీకవిభీతుడై రాజాగొద్దకుపోయి 'మీకావిడకుల గౌరవించెదరా? శతకమొక్కటిని చేయుచున్నదరా?' యనిఅడిగెనట. అందులకురాజాగారుకవిచేత [illegible] శతకనిరటపిమ్మట యీకవియే "కొల్లబట్టదండకమును" చెప్పెనట- అందులకిట్టవకిట్టుకిట్టక పెయ్యిపట్టెను ఆమెభర్తను బ్రతికించిరిట. దండకమపూర్తియగునప్పటికి ఆ మెభర్తపూర్తియయ్యెనట. ఇప్పటికిని ఏమారివిట్లుమాత్రముగల [illegible] ట చెప్పటకప్పట్టుచున్నది-

ఈసంస్థానాధిపతులట్టుకంటియాంధ్రకవులకు పెక్కురపాషించిరి- వీరికి యాంధ్రమునగల యాదరణ మెండు. పులచేపెక్కులాంధ్రగ్రంథముల రచియించబడి భాషాభివృద్ధిపొందిచిరి- చిత్తూరు మండలమున, నప్పటికిని, యిప్పటికిని యాంధ్రకవులకు ఆకుటుంబముల, ఈంటున్నారనియు చెప్పక తప్పదు- ఈదేశవిప్లవమును నాంధ్రభాషకు చేయూతనొసగుమ చేయుచున్నది- కనుక యాంధ్రజిల్లాలలోదీనికిల ప్రాముఖ్యముహారము-

ఆంధ్ర పత్రిక.

రవీంద్రునికిమహాత్ముడు పంపించిన చెక్కు కథ

దీనబంధు అండ్రూస్ స్మారకనిధికి విరాళములకై దేశాయిగారి విజ్ఞప్తి

గాంధిమహాత్ముని ప్రధానకార్యదర్శి మహాదేవదేశాయిగారిట్లు ఒకవిజ్ఞప్తిని ప్రకటించినారు

గాంధిమహాత్మునకు మామూలు పరిస్థితులలో కూడ తీరుబడియుండదు- యుద్ధమువల్లయుత్పన్నమైనవిపరీతపరిస్థితులలో ఒకగంటలు పనిలేకవనువారలుటలేదు. మహాత్మునికిప్పుడు మెడల టికలశరీరదార్ఢ్యముగూడ హెచ్చుగాలేదు. వేళాగ్రామునుమనకటుమహాత్ముని కిచ్చకుచేదనుసంగతి అందరికెరిగినదే.

ఈనమయ్య పేట్ భువశ్యామదాసు బిర్లాగారికు వర్తమానమల్లె కొయి కవేలుగారును వర్తమానచ్చిరి. "మీయనుంటుతెలను ఒకపారితోయంటుకొకచ్చి అక్కడకొద్దిగోజాలున్నయెడల మీయునకోరినప్రకారమువీనబంధు అండ్రూస్ నిధికిధనమును వసూల్చుటలోనేమునూడ సర్వవిధములసహాయముచేసెదము-మీయాప్రస్తుతస్థితిలో దేశసంచారము చేయుటకునుశాంతినికేతనమునకు వెళ్లుటకును పెంపు మాత్రముఅంగీకరించము- మీకొలమునకు దేశములక్కుతిరిలుకగుటిచేతమాధనముసు సమకూర్చుటకై మీరిప్పుడుసంచారము చేయుకూడదు- అనిమహాత్మునితో చెప్పిరి-

రవీంద్రుని పూర్వకథ

౧౯౩౬మార్చిలో గాంధిమహాత్మునితో నేను మధిల్లిలో కలిసితిమి-అప్పుడుగురుదేవుడు రవీంద్రుడు సుకనలుకగు నాకులో ఢిల్లీలోనిన నాటకములు ప్రదర్శించుటకువచ్చెను-అప్పటికాయుసేవ్వకు ౭౦ ఏండ్లుండును శాంతినికేతనమునకుధనమును సమకూర్చుటకీమ్మయంలో దేశమందంతటసంచారముచేసి ధనమాటకములుఅన్నిచోట్ల ప్రదర్శించి ధనము సుసమకూర్చలేనని అప్పుడుగురుదేవునిబ్బయించెను-అప్పుడుచంద్రశేఖరుడు నాటకమును ప్రదర్శించినురుదేవుడు బాలబలితట్లుకవబడెను. వార్ధక్యలక్షణములు కనబడుచుండెను-అరయములో గురుదేవుడు నాటకాలలో వేసాలువేయుటకు గాంధిమహాత్ముడెంతమాత్రము ఇష్టపడలేదు-దీనినుగురించిమహాత్ముడు ఘనశ్యామదాసు బిర్లాగారితో చెప్పెను-

ఆరువేలరూపాయల చెక్కు

బిర్లాగారు వెంటనే ఆరువేల రూపాయలకు చెక్కువ్రాసి మహాత్మునకిచ్చిరి- ౧౯౩౬మార్చి ౨౭తేదిని యిచ్చినదిమహాత్ముడు ఆ టవే గురుదేవునకు యిట్లొకలేఖవ్రాసి, దానిచెక్కుకు స్వయముగాను గురుదేవునకిమ్మని యిద్దరు పెంపు అలేఖలో ఈక్రిందివిధముగనుండెను.

"శాంతినికేతనమునకు అవసరముకంటె వ్యయమధికముగు టవలన ౬౦౦౦రూపాయలు మీరిప్పుడు అత్యవసరముగా కావలెనన్నయు, అమొత్తముసమకూర్చుటకు మీరు సంచారముచేయుచు నాటకములు ఆడుచున్నారనియు మాకు తెలిసినది-అందువల్ల ౬౦౦౦రూపాయలకు ఢీకిన్యాగా మీకొకచెక్కును పంపించుచున్నాను- ఈ వార్ధక్యమూలో, అందులోనుమీయు ఆరోగ్యముసరిగాలేని వియోగనమయములో మీరిట్లుచేయుట మాకు బాధాకరముగాయున్నదిఅదె-శాంతినికేతనముయొక్క ఆర్థికస్థితినిగురించి మాకేమియు తెలియుదని మేము ఒప్పుకొనుచున్నాము-ఇప్పుడు ప్రపంచములో నున్నమహాకవులందరిలోమీరు శ్రేష్ఠులగు న్నారు-మీకీర్తి ప్రపంచములో అన్ని దేశాలలోనకూడా వ్యాపించినది. మీకురచించినకవితలు ప్రతీదియుమెరవెడుచున్నయి-మనదేశములోయున్నది- భగవంతుడుమీకు అత్యుత్తమపూర్వమునైనశక్తులను గ్రహించి వారు-వాటినిమీరుపవిత్రయోగముచేసి భారతదేశవిఖ్యాతిని వెంటరెట్టింపుకునునట్లు చేయుకలిగినారు-మీవలన ప్రపంచములో భారతదేశానికి గౌరవముచాలఅధికమయినది- భగవంతుడు గ్రహముతలన మనదేశములోధనవంతులుగానున్నవారంతయుకలని యీమొత్తమును మీకుసమర్పించుటమువ్యకర్తవ్యమని మేము నిశ్చయించినాము-మాపేరులను వెల్లడించుట మా కెంతమాత్రము యిష్టములేదు ఇంతపెద్దమొత్తము నీయనలేకచిందునందుకు మేముచాలాలో పడుచున్నాము-అనేకకారణాలవల్ల యింతకంటె హెచ్చుమొత్తమును మేమిప్పుడివ్వజాలకపోయినాము-నాటక సంచారము గురించి మీరిదివరకుచేసినయేర్పాట్లవల్లనిచాలా అవసరముతీరిందనుగోరుచున్నాము- మీరుదీర్ఘాయురారోగ్యసంపన్నులైదీర్ఘకాలముభారతదేశమునకు సేవచేయగలుగునట్లు భగవంతుడనుగ్రహించును గాకఅని మేము మనఃపూర్వకముగా కోరుచున్నాము"

గురుదేవుని ఆనందము

ఆలేఖను చెక్కునుగురుదేవునకిచ్చితిని గురుదేవునకు అపరిమితమైన సంతోషముకలిగెను అదివరకు సంచారమునకై చేయబడిన యేర్పాటులు అన్నిటినిగురుదేవుడురద్దుచేసెను-అప్పుడు గురుదేవుడుమహాత్మునకొకలేఖవ్రాసి పంపెను [illegible]-దానిలోనుదిగువవ్రాయబడిన వాక్యములుఇప్పటికి నాకుబాగాజ్ఞాపకమున్నది-

"మీరిచ్చినయీ గొప్ప సహాయములో అమూల్యమైనప్రోత్సాహముచేసినందుకు నాకృతజ్ఞతనుమీకు పరిపూర్ణముగనటెలుపజాలనుమాటలు సరిపోవుటలేదు- మీరు నాకర్తవ్యధర్మమును పరిరక్షించినారు- మీరుదానిని నాకు జ్ఞాపకముచేసినారు"

దేశీయుల ఋణము

గురుదేవుడు దివంగతుడైనాడు. దీనబంధుఅండ్రూసుగారుకూడా దివంగతులైనారు. శాంతినికేతనదక్షిణమునదేశీయులందరును తీర్చవలెనినఋణము మాత్రమింకా మిగిలియేయున్నది-అండ్రూసునిధికివసూలుచేయుటకు ముఖ్యావసరమునటకు గాంధిమహాత్ముడుబొంబాయికివచ్చుటయే ప్రబలనిదర్శనము-కనుకధనవంతులైన బొంబాయివారు అందరుమానందువారములలోమహాత్ముని భిక్షాపాత్రలోధనమునువేయగోరుచున్నాను-ఇందు విమిత్తమువారములలోవారితో బొంబాయిలోనుండుటకు మహాత్ముడునిశ్చయించినాడు-

విద్యార్థి డిప్లొమ్యాలవిముడల

బీహారులో విద్యార్థులందరను ఢిల్లీలోజరుగు అఖిలభారతవిద్యార్థులసభలలో పాల్గొనుటకు అవకాశము కలిగించునిమిత్తము బీహారు ప్రభుత్వమువారు డిప్లొమ్యాలుగానున్న ఆరుగురువిద్యార్థుల అనుమతులటకునిశ్చయించినారు- వీరినారుగురును రాష్ట్రీయవిద్యార్థిసంఘములోసభ్యులు-మరినొకరిని నిర్బంధవిముక్తులచేతురని తెలిసినది- ఇదివరకున్న నిరోధములపతోలగించుటకుగూడ ప్రభుత్వమువా అనిశ్చయించినారు-

చందా వివరాలు

సాలీనా చందా ౭ హాలీ రూపాయలు

ఆరునెలలకు ,, ౪-౦-౦ ,,

(బ్రిటిష్ ఇండియాలో సంవత్సరమునకు ౭ రూపాయలు)

గోలకొండపత్రిక

Golkonda Patrika

The only Popular paper
That reaches The masses
In the Dominions

Best Medium
For
Advertisement

Volu 17 — No 4 | Published on every Monday and Thursday — Hyderabad Dn. | 18—5—1942

హైదరాబాదు మహామాత్యులుగారు సర్ మీర్జా ఇస్మాయిల్‌గారితో కలిసి మాట్లాడినారు.

... ...

ఇటీవల శాసనసభలో అంగీకరింపబడిన మార్పు లను గురించి శాసనసభలో విమర్శచేసిన జాగీర్దారులు తమ అభిప్రాయములను తెలుపుచున్నారు- అందుకై ఒక సమా వేశము నవాబ్ జుల్ఖదర్‌జంగు గారి అధ్యక్షతలో ౧౦ తేదిన జరిగెను- తమ అభిప్రాయమును మహామాత్యు లకు తెలుపుకొన్నారు.

... ...

౧౫ మే సాయంత్రం ౫ గంటలకు రెడ్డిహాస్టలులో పరోపకారి పాయము వారు ప్రపంచములో నూతనయుగము ఆవిష్కరణమును గురించి ఉపన్యసించుచున్నారు-

... ...

౧౯ మే సాయంత్రం ౭ గంటలకు సుల్తాన్ బజారు ఆర్యసమాజమందిరములో శ్రీ గణపతి శాస్త్రి గారి అధ్యక్షతలో కేశవరావుగారి స్మారక జన్మోత్సవము చేయుచున్నారు.

... ...

హైస్కూల్ లీవింగుసర్టిఫికెట్ పరీక్షల ఫలితములు వెలువడినవి-

... ...

హైదరాబాదు పోలీసుశాఖలోని ఒక అమీను (సబుఇన్స్పెక్టర్) ఒక స్త్రీనిపట్టుకొని అమె మానభంగ మొనరించెను- ఆమె పైనగరకొత్వాలుగారు అమీనును ఉద్యోగమునుండి డిస్మిస్ చేయుచూ ఉత్తరువునిచ్చిరి. "పోలీసువారు ప్రజల గౌరవము రక్షించువారైయున్నారు కాని వారిమానభంగము చేయుటకు ఏర్పాటుకాలేదు"

..

హైదరాబాదు పూర్వీయులు మ- రా- శ- నిజాం గారికి "మల్లిక్ షుఅరా" (కవిరాజు) అను బిరుదమును ప్రసాదించినారు. దానిని శ్రీవారు అంగీకరించినారు అందుకై ఒక ఉద్దూకవి సమ్మేళనము ౧౭ తమర్దా మహారాజు హైదరాబాదు టౌన్‌హాల్ లో జరుగును.

... ..

భజనకు అధికారుల అనుమతి

(ఓ- వి-)

ఇక్కడ క్రైస్తవమిషను వారి హరిజనుల పాఠశాలగలదు-బడిపరిస్థితులు బాగుగాలేకుండుటచేతను- మరియు హరిజనులకు నీటివసతులు బాగుగాలేనందున చాల కష్టంగానున్నది-

ఈ గ్రామంలో తేదిర-౫-౪౨ నాడు మధ్యాహ్నం యుద్ధవు పద్మశాలీయులపిల్లలు గ్రామంవెలుపలికి బహిర్ భూమికి వెళ్లియుండిరి- ఒకయింటికప్పుపైనుండి ఒక పెద్ద సర్పము దుమికి ఒక పిల్లకాలుకు తోకతో చుట్టి రెండవపిల్ల సాయమ్మ అను పిల్లకు కాలుకు కాటుపెట్టగా దకగంటలో మరణించెను.

బాలానగర్ తాళ్లకాబాద్ ౯-౫-౪౨

ఇక్కడ యీసంవత్సరం వర్షములు లేక పశువులకు నీటిచెరువులు చాలకష్టంగావుండి-జనులకు కూడ నీటిది గరియుకూలీలులేక చాలకష్టపడుచున్నారు. ఈ గ్రామంలో కొన్నిదివసములు రాత్రికాలమందు గ్రామస్థులు కొందరు భజనచేయుచుండిరి- ఇట్టి భజనకు ప్రభుత్వంవారి సెలవు కావలసినది అని అన్నందున భజన మానుకొన్నారు.

శంకరంపేరభద్రయ్య అనువారికి రాష్ట్రములో నికిరానీయకుండా ఆజ్ఞయిచ్చియుండిరి కానివారురా నేలచ్చిరి- అందుపైవారిని వధిరలో అరెస్టు చేసియుండిరి- వారిని విచారించి ఇ నెలల శిక్షయిచ్చిరి- దానిపైవారు సెషన్‌లో అపీలు చేసిరి- ఈ కార్యకలాపం పూర్తి అయ్యేవరకువారు ౪ నెలలు జెయిలులో గడిపినకేసి.ల్- కుదకుమరి ఫోలో ఇంతవరకనుభవించిన శిక్షచాలునే అని వారిని వదలిపేసిరి-

...

ఒడ్డంపల్లారెడ్డిగారికిచ్చిన శిక్షపై ఓరంగల్ సెషన్‌లో మురాపా చేయబడినది-

మానససరోవర రహస్యము

హిమాలయ పర్వతాలమీద సముద్రమట్టమునకు ౧౫౦౦౦ అడుగులయెత్తునయుండే మానస సరోవరకేంద్రమును చేరుటకై ప్రణోవానందస్వామిగారు ప్రయత్నించుచున్నారు- వీరు బెంగాళ దేశిన కలకత్తానుండి ఇందుకై బయలుదేరుచున్నారు- అనిరమ్యకేంద్రములో అనిరమ్య అవికేవల ఉండునుకొబట్టి అకేంద్రమునకు పోవుటకుమానవునికిపీలంకాదని అక్కడఉండే వారలనుకొనుచుందురట- ఈస్వామిగారు ఇదివరకుఎన్నో సారులు ఆసరోవరమును చూచిఉండిరట కానిమధ్యభాగానికిపోలేదట, దానిచుట్టుకొలత ౫౪ మైళ్లు ఇంతవరకు ఎవరుగానిదానిమధ్యభాగానికి పోగలిగియుండలేదట-

౧౯౦౭-వ సంవత్సరములో స్వీడ్ హెడిన్ అనుస్వీడను లేకీయుడు ఈసరస్సులో తిరిగిపరిశీలించుటకై కాన్వాస్ పడవనునిర్మించుకొనియుండెను- ఇప్పుడుస్వామిగారు మంచి ఆధునికమైన పడవను నిర్మించుకొనుచున్నారు-

నెహ్రూగారి తంతి

మదరాసుశాసనసభల కాంగ్రెస్‌పక్ష సభ్యులకొందరు తంజావూరులో సభలనుచేసి అలహాబాదుతీర్మానములను నిరసించుచున్నట్లు తంజావూరుపట్టణ కాంగ్రెసుసంఘమువారు, నెహ్రూగారికితంతిపంపిరి-దానిపై నెహ్రూగారు, భారత కాంగ్రెసుసంఘమువారి తీర్మానములకు విరుద్ధముగా కాంగ్రెసుసభ్యులెవ్వరును ప్రచారము చేయరాదనియు ఈవిషయమునుగూర్చి పట్టణ కాంగ్రెసుసంఘమువారు రాష్ట్రీయకాంగ్రెసుసంఘమునకు తెలుపవలెననియు తంతినిచ్చిరి-

శ్రీబిరారు యువరాణి నగరసంరక్షణ మహిళాదళము

బులెటిన్ నం. 4

దళముయొక్క సభ్యురాండ్రెల్లరును ఈ ప్రకటనకై వేచియుండగోరెదము. ఇవి వారమునకు మూడుసార్లు పత్రికలలో ముల్కీభాష లన్నిటియందును ప్రకటితమగును సభ్యురాండ్రకు వాటిద్వారానే వర్తమానము లందజేయబడును.

ప్రకటనలను వేరుచేసి సభ్యురాండ్రు ఉంచుకొనవలెను- దళముయొక్క పని దీనివల్ల తెలియగలదు.

వివరములు తెలిసికొనగోరువారు:—

సెక్రెటరీ మహిళాదళము, ఏ. ఆర్. పి ఆఫీసు,

సైఫాబాదు టెలిఫోను 2443

బులెటిన్ నం. 5

ఏ. ఆర్. పి.

ప్రథమ చికిత్స

హోమ్ నర్సింగు

యొక్క

ఉన్నత పాఠ్యప్రణాళిక,

ఎనిమిదేసి ఉపన్యాసముల మూడుక్రొత్త పాఠ్యవిషయములు ఈవారము ప్రారంభమగును. తర్వాత సెంట్‌జాన్‌యాంబులెన్సువారు పరీక్ష జరుపుదురు. ఉపన్యాసములు వారమునకు మూడుదినములు చొప్పున ఇంగ్లీషులో మహబూబియా గర్ల్సు స్కూలులో జరుగును.

ఏ.ఆర్.పి.—ఉపన్యాసకురాలు: మిసెస్ ముర్రెల్.
ఉదయము ౮-౩౦ గంటలకు.

ప్రథమ చికిత్స—ఉపన్యాసకురాలు; మిసెస్ మఖ్బూల్ అలీ
ఉదయము ౧౧-౩౦ గంటలకు.

నర్సింగు—ఉపన్యాసకురాలు; మిసెస్ బర్నెట్
ఉదయము ౯ గంటలకు.

ఇంకను వివరములు కోరువారు మిస్ లిన్నెల్, మహబూబియా స్కూలు, టెలిఫోనునం. ౨౯౭౩ కు గాని

సెక్రెటరీ విమెన్స్ కోర్ ఏ.ఆర్.పి ఆఫీసు

సైఫాబాదు టె. నం. ౨౪౪౩ కు గాని

వ్రాసి తెలుసుకొనవలెను.

ప్రారంభము

23 మే 1942

శనివారము

ఆత్రే పిక్చర్సు

వారి

అనుపమాన

సంసారిక చిత్రము



చరణోంకీ దాసీ

అత్తల దౌర్జన్యము, ఆడబిడ్డల అసూయ, మామగారి సూక్ష్మభావము, భర్తయొక్క అసహాయతలవల్ల, భూలోకనరకమనుభవించే కోడండ్లు యింకాభారతదేశములో ఉన్నారని చూపిస్తుంది

దుర్గాఖోటే, వనమాల, గజానన్ జాగీర్దార్ అవినాష్

మొదలగువారు నటించారు

నేటిరాత్రికి

డాక్టర్

పురజనులకోరికపై 9 వ వారము నడుస్తున్నది

ఎక్సెల్సియర్ సినిమా

హైదరాబాదు

కిద్వాయిగారి నిర్బంధమునకు కారణము

కిద్వాయిగారిని నిర్బంధించుటనుగూర్చి ప్రజలలో బయలుదేరిన వదంతి సరికాదని తెలుపుచు సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారు క్రిందివిధముగా ఒకప్రకటన కావించిరి-

"కిద్వాయిగారు ఫార్వర్డుబ్లాకు సభ్యులలో ఒకరికి లేఖవ్రాసినందువల్ల ప్రభుత్వమువారు కిద్వాయిగారిని నిర్బంధించిరను వదంతిరసరికాదు, ఆ ఉత్తరముసంగతి ప్రభుత్వమునకు తెలియనే తెలియదు- దేశరక్షణకున్న యుద్ధకార్యములకును విరుద్ధముగా పనిచేయుటయేకిద్వాయిగారి నిర్బంధమునకు కారణమైయున్నది"

రాయనపెట పట్టికమిటీఎన్నికలు

రాయనపేటపట్టికమిటీయొక్క నూతనసంవత్సరఎన్నికలు సంఘాధ్యక్షులు హాజరగుటకు అవ

గాంధిమహాత్ముని భిక్షాపాత్ర

యీభిక్షాపాత్రద్వారా ఆంధ్రదూప్ స్మారకనిధికి మే ౧౪వతేదివరకు 3 లక్షల రూపాయలవసూలైనవి-ఇక్కడనరెండులక్షలు ౧౪వ తేదిలోగా వసూలగునని ఆశించుచుండిరి- ౧౪వ తారీఖున గాంధిగారితో కాంగ్రెసు సోషలిస్టు పార్టీసభ్యులు మున్నగు పలువురు సంభాషించిరి. వారిపార్టీ వలనయములందు జరుగుచున్నవి పాల్గొనుచుండిరి-

కొత్తమాలేనందున ఆంధ్రమహాసభ జిల్లాకమిటీ కార్యదర్శులను శ్రీయుత యన్- రాయవాధం బి-ఏ గారి అధ్యక్షత ౧౦-౫-౪౧ వ తేది సమావేశమై యీదిగువవారిని తన కార్యనిర్వాహకవర్గమును ఎన్నుకొంటమైనది

అధ్యక్షుడు కాటిబండ్లరఘుపతిరావుగారు,
కార్యదర్శి- రావిళ్లజానకిరామయ్యగారు,
మరియు ౫ మంది కార్యనిర్వాహక సభ్యులు

Printed and Published by G. Ramakrishna Reddy at the Golconda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L